


www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి

రి.నెం. 119/2015

ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా

ఉచిత కళ్యాణ మండపం | స్వయం ఉపాధి శిక్షణ

ఉచిత రక్తదానము | ఉచిత న్యాయ సలహాలు

ఉచిత కంప్యూటర్ శిక్షణ

సంప్రదించవలసిన చిరునామా

ఆవుల విజయభాస్కర రెడ్డి B.A.,LL.B

ఆళ్లగడ్డ

9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 13-12-2022 సంపుటి : 04 సంచిక : 99 పేజీలు : 4 వెల : రూ 3-00


## ముంపు బాధితులకు రూ.2వేలు.. రేషన్: సీఎం జగన్



అమరావతి: మాండౌస్ తుపాను కారణంగా రాష్ట్రంలో నష్టపోయిన రైతులకు పంటనష్టం పరిహారం అంచనాల నమోదును వెంటనే ప్రారంభించాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.వచ్చే వారం రోజుల్లోగా ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. పంటనష్టం అంచనాలో కలెక్టర్లు, అధికారులు ఉదారంగా ఉండాలని.. మానవతా దృక్పథంతో వ్యవహరించాలని సీఎం జగన్ సూచించారు. పంట నష్టపోయిన రైతులు నిరాశ చెందకూడదన్నారు. రంగుమారిన, తడిసిన ధాన్యాన్ని కొనడం లేదని, తక్కువ ధరకు కొంటున్నారనే మాట ఎక్కడా వినిపించకూడదని అధికారులకు స్పష్టం చేశారు.రైతులు వేయబోయే తర్వాతి పంటకు 80 శాతం రాయితీతో రైతులకు విత్తనాలు అందించాలని సీఎం ఆదేశించారు. మాండౌస్ తపాను ప్రభావంతో ముంపునకు గురైన బాధిత కుటుంబాలకు రూ.2వేలు, రేషన్ అందించాలన్నారు. ఇంట్లోకి నీరు వచ్చినా ప్రభుత్వం పట్టించుకోలేదనే మాట రాకూడదని.. కచ్చితంగా వారికి సాయం చేయాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు. పట్టణాలు, పల్లెలు అని సంబంధం లేకుండా సాయం అందించాలన్నారు. గోడ కూలి ఒకరు మరణించారని సమాచారం వచ్చిందని.. మరణించిన వ్యక్తి కుటుంబానికి వెంటనే పరిహారం అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు.

## పోలవరం ఇప్పట్లో పూర్తి కాదు.. ప్రత్యేక హోదా లేనే లేదు: కేంద్రం

దిల్లీ: ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా ఇచ్చేది లేదని మరోసారి కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రత్యేక హోదా అంశం ప్రసుత్తం ఉనికిలోనే లేదని తేల్చి చెప్పింది. రాజ్యసభలో వైకాపా ఎంపీ సుభాష్‌చంద్ర బోస్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి రావు ఇంద్రజిత్ సింగ్ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు."వివిధ కారణాలు, ప్రత్యేక పరిస్థితుల రీత్యా గతంలో జాతీయ అభివృద్ధి మండలి కొన్ని రాష్ట్రాలకు ప్రత్యేక హోదా కల్పించింది. జనరల్ కేటగిరి రాష్ట్రాలు, ప్రత్యేక హోదా రాష్ట్రాల మధ్య పన్నుల పంపిణీకి సంబంధించి 14వ



ఆర్థిక సంఘం ఎలాంటి వ్యత్యాసం చూపలేదు. ప్రణాళిక, ప్రణాళికేతర కింద రాష్ట్రాల అవసరాల మేరకు నిధులు బదలాయించేందుకు 14వ ఆర్థిక సంఘం అనేక అంశాలను పరిగణనలోకి తీసుకుంది. ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకే 2015-20 మధ్య రాష్ట్రాలకు పంచే పన్నుల వాటాను 32 శాతం నుంచి 42శాతానికి కేంద్రం పెంచింది. దీనికి కొనసాగింపుగా 15వ ఆర్థిక సంఘం కూడా 41శాతం పన్నుల వాటాకు సిఫార్సు చేసింది. నిధుల పంపిణీ ద్వారా వీలైనంత మేరకు ప్రతి రాష్ట్రానికి వనరులు అందించేందుకు కేంద్రం ప్రయత్నం చేస్తోంది. నిధుల పంపిణీ తరువాత కూడా వనరుల లోటు ఉండే రాష్ట్రాలకు.. రెవెన్యూ లోటు పూడ్చేందుకు గ్రాంట్స్ అందిస్తోంది" అని కేంద్ర మంత్రి వివరించారు.నిర్ణీత గడువులోగా పోలవరం పూర్తి కావడం కష్టమని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, ఖర్చు, జాప్యంపై రాజ్యసభలో వైకాపా ఎంపీ సుభాష్ చంద్రబోస్ అడిగిన ప్రశ్నకు కేంద్ర జల్‌శక్తిశాఖ సహాయ మంత్రి బిశ్వేశ్వర్ టుడు సమాధానం ఇచ్చారు. పోలవరం నిర్మాణంలో జాప్యం జరుగుతోందా అని వైకాపా ఎంపీ ప్రశ్నించగా.. షెడ్యూల్ ప్రకారం 2024 మార్చి నాటికి పూర్తి కావాల్సి ఉందని కేంద్ర మంత్రి తెలిపారు. కానీ, వివిధ కారణాల దృష్ట్యా ఈ గడువులోగా ప్రాజెక్టు పూర్తి కావడం కష్టమని స్పష్టం చేశారు.

## బీఆర్ఎస్‌కు మద్దతుపై సజ్జల రామకృష్ణారెడ్డి కీలక వ్యాఖ్యలు



అమరావతి: ప్రభుత్వం, ప్రతిపక్ష పార్టీలను ప్రజలను గమనిస్తున్నారని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.సోమవారం ఆయన తాడేపల్లిలో వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, చంద్రబాబు సీఎంగా ఉండగా బెంజ్ సర్కిల్‌ను బ్లాక్ చేసేవారు.. ఇప్పటికీ చంద్రబాబు, పవన్ రోడ్‌షోలు చేస్తూనే ఉన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్నారన్నారు."భూ సర్వేతో రెవెన్యూ శాఖలో సీఎం జగన్ సంస్కరణలు చేస్తున్నారు. భూముల రీసర్వేపై ప్రతిపక్షాలు విమర్శలు సరికావు. చంద్రబాబు సైకో అని ప్రజలు భావిస్తున్నారు. ఆర్థిక పరిస్థితిని సీఎం జగన్ బ్యాలెన్సింగ్ చేస్తున్నారు. సమైక్యం కోసం నిలబడ్డ ఏకైక పార్టీ వైఎస్సార్‌సీపీ. 8 ఏళ్లైన విభజనపై విచారణ జరుగుతూనే ఉంది. నా వ్యాఖ్యలను రాజకీయం చేయాల్సిన అవసరం లేదు"అని సజ్జల అన్నారు.బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలని అడిగితే ఏం చేయాలనే విషయంపై ఆలోచిస్తాం. దీనిపై అందరితో చర్చించి సీఎం జగన్ నిర్ణయం తీసుకుంటారు. రాజకీయ పార్టీగా ఎవరు ఎక్కడైనా పోటీ చేయొచ్చు. కర్ణాటక, తమిళనాడులో పోటీ చేసే ఉద్దేశం మాకు లేదు. ఏపీ సంక్షేమం, అభివృద్ధి తప్ప.. సీఎం జగన్‌కు వేరే ఆలోచన లేదు" అని సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు.

## గుజరాత్‌లో కొలువుదీరిన ప్రభుత్వం..

### రెండోసారి సీఎంగా ప్రమాణం చేసిన భూపేంద్ర పటేల్

గుజరాత్‌లో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరింది. ఆ రాష్ట్ర 18వ ముఖ్యమంత్రిగా భూపేంద్ర భాయ్ పటేల్ రెండోసారి ప్రమాణం చేశారు. సోమవారం గాంధీనగర్‌లోని కొత్త సెక్రటేరియట్ భవనంలో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ దేవవ్రత్ ఆయనతో ప్రమాణం చేయించారు. అనంతరం నూతన సీఎంగా భూపేంద్ర భాయ్ బాధ్యతలు తీసుకున్నారు. సీఎంతోపాటు పలువురు ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోడీ సహా, కేంద్ర మంత్రి అమిత్ షా, బీజేపీ పాలిత రాష్ట్ర ముఖ్యమంత్రులు, పలువురు బీజేపీ నేతలు హాజరైన కొత్త ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు.భూపేంద్ర భాయ్ పటేల్.. అసెంబ్లీ ఎన్నికలకు ఏడాది ముందు తొలిసారి సీఎంగా బాధ్యతలు చేపట్టారు. తాజా జరిగిన ఎన్నికల్లో ఆయన




నేతృత్వంలోనే బీజేపీ చారిత్రక విజయం సాధించిన విషయం తెలిసిందే. దీంతో మరోసారి పార్టీ అధిష్ఠానం ఆయనకే పాలనా పగ్గాలు అప్పజెప్పింది.రెండు విడుతల్లో జరిగిన గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 182 అసెంబ్లీ స్థానాలకు గాను బీజేపీ 156 సీట్లను హస్తగతం చేసుకున్న విషయం తెలిసిందే. ఇక కాంగ్రెస్ 17 స్థానాలకే పరిమితమవగా, ఆప్ 5 స్థానాల్లో గెలుపొందింది. ఇక సీఎం భూపేంద్ర పటేల్.. అహ్మదాబాద్ జిల్లాలోని ఘట్లోడియా స్థానం నుంచి 1.92 లక్షలకు పైగా ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

## జగన్ ఆదేశిస్తే ఎంపీ/ఎమ్మెల్యేగా పోటీ చేస్తా: డొక్కా మాణిక్య వరప్రసాద్

తుళ్లూరు: సీఎం జగన్ ఆదేశిస్తే ఎంపీ లేదా ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు తాను సిద్ధమని వైకాపా ఎమ్మెల్సీ, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ తెలిపారు.గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం వెంకటపాలెంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో డొక్కా మాట్లాడారు. ఎస్సీలు వారి రిజర్వుడు స్థానాల్లోనే పోటీ చేయాలనే నిబంధన ఎక్కడా లేదన్నారు. తమకు బలమున్న జనరల్ స్థానాల్లోనూ పోటీచేయొచ్చని చెప్పారు. తనకు గుంటూరు, విజయవాడ ఏదైనా ఫర్వాలేదని ఆయన వ్యాఖ్యానించారు. గుంటూరు జిల్లాలో వైకాపా విజయం సాధించేందుకు త్వరలోనే పార్టీ ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహిస్తున్నట్లు



తెలిపారు.రాజధాని రైతుల ప్రత్యామ్నాయ మార్గాలను సూచిస్తే వాటిని సీఎం జగన్ వద్ద చర్చించి ఆమోదించేందుకు తనవంతు కృషి చేస్తానని డొక్కా మాణిక్య వరప్రసాద్ చెప్పారు. అమరావతి పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలకు త్వరలోనే శ్రీకారం చుడతామన్నారు. తుళ్లూరు, శాఖమూరు రోడ్లను అభివృద్ధి చేస్తామని చెప్పారు.

## 'హామీలు ఇచ్చి మోసం చేసిన దుర్మార్గుడు చంద్రబాబు'

అనంతపురం: నారా చంద్రబాబు నాయుడు ఎల్లోమీడియా కుట్రను దీటుగా ఎదర్కొవాలని ఏపీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు పిలుపినిచ్చారు.ఈ మేరకు ఆయన అనంతపురంలో వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ..' ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన నాయకత్వంలో 98 శాతం హామీలు అమలు చేయడం చారిత్రాత్మకం అని ప్రశంసించారు. కానీ 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు ఏ ఒక్క మంచిపనైనా చేశారా? అని నిలదీశారు.ప్రజలకు హామీలు ఇచ్చి మోసం చేసిన దుర్మార్గుడు చంద్రబాబు నాయుడు అని మంత్రి పెద్దిరెడ్డి విరుచుకుపడ్డారు. చంద్రబాబు ఏపీ అభివృద్ధికి అడ్డంకులు సృష్టిస్తున్నారని విమర్శించారు. ప్రస్తుతం టీడీపీ అవశాన దశలో ఉందని, మళ్లీ అధికారంలోకి రావడం ఒక కల అని ఎద్దేవా చేశారు. అంతేగాదు చంద్రబాబు బీసీలకు చేసిందేమీ లేకపోగా, వాళ్లను వంచనకు గురిచేశారంటూ ఆరోపణలు చేశారు.ఐతే బీసీ సామాజిక వర్గానికి చెందిన 80 వేల మందికి పదవులు ఇచ్చి గౌరవించిన ఘనత మాత్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కుతుందని నొక్కి చెప్పారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కార్యకర్తలను ఉద్దేశిస్తూ... జగన్ నాయకత్వంలో పనిచేస్తున్నందుక మనమంతా గర్వపడాలన్నారు. ఈ మేరకు అనంతలో జరిగిన వైఎస్ఆర్‌సీపీ సమావేశంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, ఉష శ్రీ చరణ్ తదితరలు పాల్గొన్నారు.



## ఏపీలో మరో జాతీయ రహదారి

విజయవాడ, డిసెంబర్ 12, ఏపీలో మరో రోడ్డు నిర్మాణం, అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఇదే విషయాన్ని కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ట్విట్టర్ ద్వారా తెలిపారు. శ్రీశైలం భక్తుల సౌకర్యార్థం ప్రకాశం జిల్లా డోర్నాల నుంచి కుంట జంక్షన్ వరు ఉన్న రహదారిని రెండు లైన్ల రహహదారిగా అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. గతి శక్తి ప్రాజెక్టులో భాగంగా 30 కిలో మీటర్ల ఈ రహదారిని రెండు లైన్లుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. అందు కోసమే కేంద్ర రవాణా, జాతీయ రహదారుల అభివృద్ధి శాఖ రూ.244.83 కోట్లతో ప్రణాళికను ఆమోదించిందని పేర్కొన్నారు. కేంద్ర రోడ్డు రవాణా రహదారులు శాఖ మంత్రి నితిన్ గడ్కరీ గురువారం రాజమహేంద్రవరంలో పర్యటించారు. రాజమండ్రి ఆర్ట్స్ కళాశాల



ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఉభయ గోదావరి జిల్లా?ల్లో రూ.3,000 కోట్లతో చేపట్టనున్న ఎనిమిది జాతీయ రహదారుల పనులకు కేంద్ర మంత్రి శంకుస్థాపన చేశారు. ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన సభ నుంచి వర్చువల్ విధానంలో బటన్ నొక్కి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ పనుల్లో అయిదు ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు, మూడు రహదారుల నిర్మాణం పనులు ఉన్నాయి.వాకలపూడి -ఉప్పాడ- అన్నవరం జాతీయ రహదారి 516 ఎఫ్ రూ.1,345 కోట్లతో 40.621 కిలోమీటర్ల మేర లేనింగ్ పనులు చేపట్టనున్నారు. సామర్లకోట-అచ్చంపేట నేషనల్ హైవే 516 ఎఫ్ 4 లేనింగ్ కు శంకుస్థాపన చేశారు. రూ.710 కోట్లతో 12.25 కిలోమీటర్ల పొడవునా అభివృద్ధి చేస్తారు. రంపచోడవరం నుంచి కొయ్యూరు ఎన్.హెచ్ 516ఇ వరకు 70.12 కిలోమీటర్ల మేర రెండు లేన్ల నిర్మాణాన్ని రూ.570 కోట్లతో చేపడతారు. కైకరం ఎన్.హెచ్ -216ఏ వద్ద ఫోర్ లేన్ ఫ్లై ఓవర్ నిర్మాణాన్ని రూ.70 కోట్లతో నిర్మిస్తారు. ఈ ప్రాజెక్టు పొడవు 1.795 కిలోమీటర్లు. రాజమండ్రి నగరంలోని మోరంపూడి ఎన్.హెచ్ - 216 ఏ ఫోర్ లేన్ ఫ్లై ఓవర్ వంతెనను 1.42 కిలోమీటర్ల మేర రూ.60 కోట్లతో నిర్మిస్తారు. ఉండ్రాజవరం ఎన్.హెచ్-216 ఏ వద్ద ఫోర్ లేన్ ఫ్లై ఓవర్ వంతెనను 1.25 కిలోమీటర్ల పొడవున రూ.35 కోట్ల వయ్యంతో నిర్మించనున్నారు. తేతలి ఎన్.హెచ్-216 ఏ వద్ద ఫోర్ లేన్ వద్ద 1.03 కిలోమీటర్ల పొడవున ఫ్లై ఓవర్ వంతెనను రూ.35 కోట్ల వ్యయంతో నిర్మిస్తారు. అలాగే జొన్నాడ ఎన్.హెచ్-216 ఏ వద్ద ఫోర్ లేన్ ఫ్లై ఓవర్ వంతెనను 0.93 కిలోమీటర్ల పొడవున రూ.25 కోట్లతో నిర్మించనున్నారు. వీటన్నిటినీ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వర్చువల్ విధానంలో రాజమండ్రిలో ఆవిష్కరించారు.

## సుప్రీంలో తేలాకే ఎస్టీ రిజర్వేషన్ బిల్లు పాస్ చేస్తాం: కేంద్రం

న్యూఢిల్లీ: తెలంగాణలో 10% బీసీ, ఎస్టీ రిజర్వేషన్ల పెంపు బిల్లుకు ఆమోదం తెలిపారా అని టీఆర్ఎస్ ఎంపీ రంజిత్ రెడ్డి లోక్‌సభలో కేంద్రాన్ని ప్రశ్నించారు.దీనిపై స్పందించిన కేంద్ర గిరిజన శాఖ మంత్రి అర్జున్ ముండా లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు.



'తెలంగాణాలో గిరిజన రిజర్వేషన్ల పెంపు బిల్లు కేంద్ర ప్రభుత్వానికి అందింది. తెలంగాణ బీసీ, ఎస్టీ, ఎస్సీ రిజర్వేషన్ల బిల్లు 2017లో హోంశాఖకు చేరింది. కానీ ప్రస్తుతం సుప్రీం కోర్టులో ఈ రిజర్వేషన్ల కేసు పెండింగ్‌లో ఉంది.అందువల్ల అత్యున్నత న్యాయస్థానంలో ఈ కేసు ఏ విషయమనేది తేలాక.. ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో గిరిజన రిజర్వేషన్లను ఆరు నుంచి పది శాతానికి పెంచుతూ జీవో నెం.33ను ఆఘూ మేఘాలపై జారీ చేసిన సంగతి తెలిసిందే. ఐతే గత పార్లమెంటు వర్షాకాల సమావేశాల సందర్భంగా.. తెలంగాణ జారీ చేసిన రిజర్వేషన్ల పెంపు బిల్లు విషయమై వివాదం తలెత్తిన సంగతి తెలిసిందే.

# సంపాదకీయం

మంగళవారం 13-12-2022

## భారత్ లో స్వలింగ వివాహాలు

అమ్మాయిల మధ్య స్నేహం అబ్బాయిల కంటే కూడా ఎక్కువగా ఉంటుంది. ఇద్దరు అమ్మాయిల మధ్య స్నేహం ఎలా ఉన్నా పెళ్లి మాత్రం అబ్బాయిలతోనే జరుగుతుంది. ఇది ప్రకృతి ధర్మం. అలా కాకుండా వేరేలా జరిగేందుకు వీలులేదు. ఒకవేళ అలా జరిగితే దానిని పెళ్లి అనరు మరోలా గుర్తిస్తుంది సొసైటీ. విదేశాల్లో అబ్బాయి అబ్బాయినే పెళ్లి చేసుకోవడం, అమ్మాయి అమ్మాయినే పెళ్లి చేసుకున్న ఘటనలు చాలానే చూశాం. కానీ, ఇండియాలో ఈ ట్రెండ్ వచ్చేసిందనే చెప్పాలి. రాజుల వంశానికి చెందిన వారి నుంచి దిగ్గజ అథ్లెట్స్‌తో పాటు సాధారన ప్రజల వరకు గే, లెస్బియన్ పెళ్లీలు చేసుకుంటున్నారు. ఇందుకు సొసైటీ అలాగే భారత చట్టాలు ఒప్పుకున్న ఒప్పుకోకపోయినా డోంట్ కేర్ అంటూ గ్రాండ్‌గా వివాహం చేసుకుంటున్నారు. అయితే తాజాగా వెల్లడైన ఓసర్వే ప్రకారం.. ప్రపంచదేశాలతో పాటు భారత్‌లోనూ ఇలాంటి పెళ్లి ఎక్కువగా జరుగుతున్నాయని తెలిసింది. అంతేకాదు.. లవ్ అండ్ రిలేషన్ షిప్‌లో యువకుడికి యువకుడు.. యువతికి యువతే ఉన్నారని వెల్లడైంది. దేశంలో స్వలింగ సంపర్కాన్ని నేరంగా పరిగణించటాన్ని 2018లో సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఎల్‌జీబీటీక్యూ ప్లస్ బృందాలు, ఉద్యమకారులు దశాబ్దాల పాటు చేసిన సుదీర్ఘ పోరాటం ఫలితంగా ఈ మార్పు వచ్చింది. లింగ వైవిధ్యత గురించి, ఎల్‌జీబీటీ క్యూ ప్లస్ సముదాయాల గురించి ప్రజల్లో అవగాహన పెరిగింది. అయితే ఇప్పటికీ సమాజంలో వీరి పట్ల వివక్ష, విముఖతలు ఎదురవుతూనే ఉన్నాయి. ప్రస్తుత కాలంలో టెక్నాలజీ కొత్త పుంతలు తొక్కుతోంది. సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు మారిపోతున్నాయి. ఇటీవల లింగభేదంతో సంబంధం లేకుండా వివాహాలు చేసుకుంటున్నారు. ఇద్దరు అబ్బాయిలు, ఇద్దరు అమ్మాయిలు ఇలా ఎవరికి ఇష్టం వచ్చిన వారిని పెళ్లి చేసుకుంటున్నారు. కాలానుగుణంగా సమాజం కూడా వాటిని అంగీకరిస్తోంది. ఇందుకు తగ్గట్లుగా ఎన్నో దేశాలు స్వలింగ వివాహాలను చట్టబద్ధం చేశాయి. మొన్నామధ్య.. ఒక అమ్మాయి తనను తానే పెళ్లి చేసుకుని సంచలనం సృష్టించింది. గుజరాత్‌లో ఇద్దరు అబ్బాయిలు పెళ్లి చేసుకున్నారు. అంతేకాదు.. ఇటు ఏపీలోనే ఇలాంటి సీన్ రిపీట్ అయింది. ఇద్దరు అమ్మాయిలు మూడుముళ్ల బంధంతో ఒక్కటయ్యారు.ప్రపంచంలోని చాలా దేశాల్లో ఈ ట్రెండ్ కొనసాగుతుంది. అంతేకాదు.. స్వలింగ సంపర్కాన్ని అడ్డు చెప్పిన పాత చట్టాలను కొట్టేస్తే కొత్త చట్టాలను తిరిగి తీసుకొచ్చాయి చాలా దేశాలు. కొద్ది రోజులక్రితం సింగపూర్ ప్రభుత్వం స్వలింగ సంపర్కాన్ని నేరం కాదని వెల్లడించింది. సింగపూర్ ప్రభుత్వం ఎన్నో దశాబ్దాలుగా వివాదాస్పద 377ఏ చట్టాన్ని అమలుచేస్తోంది. ఇది బ్రిటిష్ పాలన నుంచి సంక్రమించింది చట్టం. ఈ చట్టం ప్రకారం ఇద్దరు పురుషుల మధ్య స్వలింగ సంపర్కం నిషేధం. స్వలింగ సంపర్కం ఆమోదయోగ్యం కాదన్నది సింగపూర్ సమాజం అభిప్రాయమని, ఈ చట్టం దాన్ని ప్రతిబింబిస్తుందని అధికారులు ఏళ్ల తరబడి చెబుతూ వచ్చారు. కానీ, గత వారం సింగపూర్ పార్లమెంట్ ఈ చట్టాన్ని రద్దు చేసింది. అంతకు కొన్ని నెలల క్రితం సింగపూర్ ప్రధానమంత్రి లీ షెన్ లోంగ్ ఈ చట్టాన్ని రద్దు చేయనున్నట్టు ప్రకటించారు. హైదరాబాద్ గత ఏడాది ఇద్దరు మగవారు పెళ్లి చేసుకున్నారు. సమాజం ఏమనుకుంటుందో అనే విషయం పక్కనబెట్టి తాము అనుకున్నది చేస్తున్నారు వాళ్లు. ఇండియన్ పీనల్ కోడ్‌లోని సెక్షన్ 377ను సుప్రీం కోర్టు తొలగించిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో జరిగిన మొదటి స్వలింగ సంపర్క వివాహం ఇదే కావడం విశేషం. అప్పట్లో దేశవ్యాప్తంగా ఈ తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ క్రమంలోనే టాలీవుడ్ హీరోయిన్ సమంత ఈ గే న్యూస్ క్లిపింగ్‌ను ట్యాగ్ చేస్తూ.. సోషల్ మీడియాలో రియాక్ట్ అయింది. గే మ్యారేజ్ చేసుకుంటున్న వాళ్లిద్దరినీ ట్యాగ్ చేస్తూ సమంత విషెష్ తెలిపింది. అంతటితో ఆగకుండా ఆ తర్వాత కూడా రెండు మూడు పోస్టులు పెట్టింది సమంత. వెంటనే ఆ పోస్ట్ డిలీట్ చేసినా అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. వైరల్ అయిపోయింది. ఈ ఘటనపై తీవ్రంగా మండిపడుతూ కామెంట్స్ చేస్తే, మరి కొందరు సమంతను సపోర్ట్ చేశారు. హైదరాబాద్‌కు చెందిన సుప్రియో చక్రవర్తి, అభయ్ డాంగ్ తెలుగు రాష్ట్రాల్లో పెళ్లి చేసుకున్న తొలి స్వలింగ సంపర్కులు వీరే కావడం విశేషం. వివాహం జరిగిన కొన్ని నెలల తర్వాత, ఈ జంట ప్రత్యేక వివాహ చట్టం, 1954 ప్రకారం స్వలింగ వివాహాన్ని గుర్తించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ దాఖలు చేశారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ హిమా కోహ్లీలతో కూడిన ధర్మాసనం ఈ పిల్‌ను విచారించింది. కులాంతర, మతాంతర జంటలు తమకు నచ్చిన వ్యక్తిని వివాహం చేసుకునే హక్కులను సుప్రీంకోర్టు కాపాడుతుంది. అలాగే స్వలింగ జంటలను హక్కులను రాజ్యాంగంలో చేర్చడం ద్వారా మాకు రక్షణ కల్పించాలని సుప్రియో కోరుతున్నారు. భారత అథ్లెటిక్స్‌లో ఒడిశాకు చెందిన ద్యుతీచంద్ తన ప్రేయసి మోనాలిసాని పరిచయం చేసింది. ప్రస్తుతం దేశంలోనే నంబర్ వన్ స్ప్రింటర్‌గా కొనసాగుతున్న ద్యుతీ.. నిరుపేద కుటుంబం నుంచి వచ్చి ఎన్నో ఆటుపోట్లను దాటుకొని వచ్చి స్టార్ అథ్లెట్‌గా ఎదిగింది. తాజాగా తన ప్రేయసి మోనాలిసాని పెళ్లి చేసుకునేందుకు రెడీ అయిన్నట్లు తెలుస్తోంది. వీళ్లద్దరు కలిసి ఉన్న ఫోటోను తన సోషల్‌మీడియాలో అకౌంట్‌లో పోస్ట్ చేస్తూ.. 'నిన్న నిన్ను ప్రేమించా. ఇప్పటికీ నిన్ను ప్రేమిస్తున్నా, ఈ ప్రేమ ఎల్లప్పుడూ కొనసాగుతూనే ఉంటుంది' అని పోస్టు చేసింది ద్యుతీ.కేరళకు చెందిన ఆదిలా నసరీన్, ఫాతిమా నూరాలు ఇటీవల వార్తల్లో నిలిచారు. ఈ ఇద్దరు మహిళలు స్వలింగ సంపర్కులు (లెస్బియన్స్). సహజీవనం చేస్తున్న ఈ జంటను వారి వారి తల్లిదండ్రులు బలవంతంగా విడదీశారు. దీంతో ఈ ఇద్దరు యువతులు కోర్టును ఆశ్రయించగా.. సహజీవనం చేసే పూర్తి స్వేచ్ఛ వారికి ఉందంటూ కోర్టు వారిని మళ్లీ కలిపింది.

## సమైక్య రాష్ట్రం సాధ్యమేనా

విజయవాడ, డిసెంబర్ 12, మైక్య రాష్ట్రంగా ఏపీ తిరిగి కలిసి పోవాలంటూ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో కలకం రేపుతున్నాయి. అయితే సజ్జల వ్యాఖ్యలపై టీఆర్ఎస్ తో పాటుగా, వైఎస్సార్‌టీపీ నేత షర్మిల అభ్యంతరం తెలపడంతో ఎటువంటి సందర్భం లేకుండా సజ్జల ఇలా ఎందుకు మాట్లాడారనే విషయంపై వైసీపీలోనే చర్చ జరుగుతున్నట్లు తెలుస్తోంది. సమైఖ్య అంశం మరోసారి తెరమీదకు తీసుకువచ్చి ఆ మూడు పార్టీలను మరోసారి ప్రజల ముందు నిలబెట్టాలనే ఆలోచన చేశారని పార్టీలో చర్చ మొదలైందిఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు తిరిగి కలసి పోవాలనే అంశంపై చర్చ జరిగితే, వైసీపీ ఒక అడుగు ముందుకు వేసి పోరాటం సాగిస్తుందని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఇప్పుడు ఈ అంశంపై చర్చ మెదలైంది. కొన్ని వర్గాలు సజ్జల వ్యాఖ్యలను లైట్ తీసుకుంటే, మరికొందరు అలా జరిగే ఛాన్స్ లేదని తెగేసి చెబుతున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాలు తిరిగి కలవటం జరిగేది కాదు కాబట్టి దాని గురించి చర్చ అనవసరం అని వ్యాఖ్యానిస్తున్నారు. ఇక తెలంగాణ నేతలు సజ్జల వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో స్పందించారు. ఆయన చేసిన వ్యాఖ్యలు దేనికి ఉపయోగం లేనివని టీఆర్ఎస్ నేతలు అంటే, షర్మిల సైతం సజ్జల వ్యాఖ్యలను తప్పుబట్టారు. ఎంతో మంది త్యాగధనుల పోరాటం వల్ల సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో మరోసారి ఆంధ్రా పాలకులు వచ్చే అవకాశం లేదని అంటున్నారు.సజ్జల చేసిన వ్యాఖ్యలపై వైసీపీ నేతల్లో చర్చ జరుగుతుంది. ఏ కారణంగా సజ్జల సమైఖ్య రాగం అందుకున్నారని వైసీపీ నేతలు సైతం ఆలోచించడం మొదలుపెట్టారు. రాజకీయంగా ఈ అంశం ఇప్పుడు సేల్ అయ్యేది కాదు. అలాంటప్పుడు సజ్జల వంటి కీలక నేత ఇప్పుడు ఈ అంశం పై ఎందుకు మాట్లాడారానే సందేశం మాత్రం సీనియర్ నేతల్లో వ్యక్తం అవుతుంది. ఇందుకు కారణం లేకపోలేదు. వాస్తవానికి రాష్ట్ర విభజనకు మూడేళ్ళ ముందు వైసీపీ ఆవిర్భవించింది. విభజన సమయంలో వైసీపీ రాష్ట్రం సమైఖ్యంగా ఉండాలనే భావించింది. మరి సజ్జల ఇప్పుడు సమైఖ్య విధానంపై మాట్లాడటం వెనుక అంతర్యంపై రాజకీయ వర్గాల్లో భిన్నాభిప్రాయలు వ్యక్తం అవుతున్నాయి. అప్పటి పరిస్థితుల్లో కాంగ్రెస్, బీజేపి, టీడీపీ కీలకంగా మారాయి. ఈ మూడు పార్టీలు విభజనలో కీలక పాత్ర పోషించాయి. విభజన అంశం ఏపీలో ప్రధానంగా చర్చకు వస్తే ముందు వరుసలో ఉండేది ఈ మూడు పార్టీలే కావటంతో ఇప్పుడు అదే కోణంలో ఆలోచించి రాజకీయంగా

ఆ పార్టీలను టార్గెట్ చేసి సజ్జల మాట్లాడారని అంటున్నారు.ఏపీలో బీజేపి, టీడీపీ, కాంగ్రెస్ పార్టీలు కీలకంగా వ్యవహరించిన విభజన అంశం పై చర్చ మెదలయితే, సెంటిమెంట్ గా ఏపీ ప్రజలు ఆ నాటి ఉద్యమాలు కళ్ళ ముందుకు వస్తాయి. దీంతో రాజకీయంగా వైసీపి ఈ వ్యవహారం పై చర్చ లేపితే, రాజకీయాలు అంతా వాటిపై నడుస్తాయి, కాబట్టి మార్కులు వైసీపీకే ఎక్కువగా వచ్చే అవకాశం ఉందన్నది సజ్జల వ్యూహమని పార్టి నేతలు అంటున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ఆర్ కు ఆదరణ ఉంది కాబట్టి, మెజార్టీ సీట్లు వైసీపీకే దక్కుతాయని వైసీపీ నేతలు భావిస్తున్నారు. ఇప్పటికే విభజన ఆంధ్రప్రదేశ్ లో 175 స్థానాలకుగానూ 151 స్థానాలు వైసీపీ దక్కించుకుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని 294 నియోజకవర్గాలలో మెజార్టీ వైసీపీకే వస్తుందని వైసీపీ లెక్కలు వేస్తుంది. సో ఈ ప్రాతిపదికన వైసీపీకే ఎక్కువ బలం ఉందని చెప్పుకోవటంతో పాటుగా, మరో సారి బీజేపీ, కాంగ్రెస్, టీడీపీ ఏపీకి చేసిన అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకువళ్ళటం ద్వారా రాజకీయంగా మరింత ఎదిగేందుకు ఉపయోగపడుతుంది కాబట్టే సజ్జల ఈ తరహా వ్యాఖ్యలు చేశారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## వారాహి అంటే భయం ఎందుకు

విజయవాడ, డిసెంబర్ 12, అసలు పోటీ చేసిన రెండు చోట్ల ఓడిపోయారు?మళ్ళీ పోటీ చేసిన ఓడిపోతారు..అసలు పవన్‌కు ప్రజా మద్ధతు లేనే లేదని వైసీపీ నేతలు ఎప్పుడు ఎగతాళి చేస్తూ ఉంటారు. అదే సమయంలో పవన్..చంద్రబాబుతో కలవాలని చూస్తున్నారని, దమ్ముంటే 175 సీట్లలో పోటీ చేయాలని సవాల్ చేస్తూ ఉంటారు. అలాగే ఆయన బస్సు యాత్ర చేయడానికి బస్సుని రెడీ చేసుకుంటే..దాని కలర్ అలా ఉంది..ఇలా ఉంది. మిలటరీ కలర్ అంటూ వంకలు పెడతారు.అసలు ప్రజా బలం లేదు..రెండు చోట్ల ఓడిపోయాడని పదే పదే ఎగతాళి చేసే వైసీపీ నేతలకు..ఆయన ఎవరితో కలిస్తే వైసీపీకి ఎందుకు?175 సీట్లలో పోటీ చేస్తారో..అసలు పోటీ చేయారో వైసీపీకి ఎందుకు? ఆయన బస్సు యాత్ర చేస్తారానికి రెడీ అయితే వైసీపీలో టెన్షన్ ఎందుకు? ఆయన బస్ కలర్ ఏదైతే వైసీపీకి ఎందుకు? ఏమైనా అభ్యంతరాలు ఉంటే రవాణా శాఖ వారు చూసుకుంటారు కదా..మరి ఈలోపు వైసీపీ ఆతృత దేనికి అని చెప్పి జనసేన శ్రేణులు వైసీపీపై ఫైర్ అవుతున్నాయి.అసలు ప్రభుత్వ బిల్డింగులకు వైసీపీ పార్టీ రంగులు వేసే వారు కూడా మాట్లాడటం విడ్డూరంగా ఉందని అంటున్నారు. అయితే ఆ బస్ పేరుపై కూడా వైసీపీ నేతలు సెటైర్లు వేస్తున్నారు. వారాహి కాదు?నారాహి అని పేరు పెట్టుకోవాలని రోజా లాంటి వారు మాట్లాడుతున్నారు. అదేమంటే ఆ బస్ కలర్ మిలటరీ వాహనాలకే వేస్తారని, దమ్ముంటే 175 స్థానాల్లో పవన్ పోటీకి పెట్టాలని అంటున్నారు. బస్ కలర్ గురించి మాట్లాడే రోజా..పంచాయితీలకు, వాటర్ ట్యాంకులకు వైసీపీ రంగులు వేసినప్పుడు కూడా చెప్పి ఉంటే బాగుండేది.ఇక ఎన్ని స్థానాల్లో పోటీ చేయాలనేది పవన్ ఇష్టం. అయినా పవన్ బాబుతో కలిసి వెళితే వైసీపీకి రిస్క్ అని అర్ధమవుతుంది..అందుకే పవన్‌కు భయపడే..ఇలా రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారని తెలుస్తోంది. ఏదేమైనా పైకి పవన్‌ని ఎగతాళి చేస్తున్నా సరే..లోలోపల పవన్ వల్ల ఇబ్బందే అని వైసీపీ నేతలు టెన్షన్ పడుతున్నట్లు తెలుస్తోంది.

## ఉండవల్లి లక్ష్యం ఏమిటీ



రాజమండ్రి, డిసెంబర్ 12, డవల్లి అరుణ్ కుమార్. రెండు రాష్ట్రాల్లో పరిచయం అక్కరలేని పేరు. వైఎస్ రాజశేఖర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా, న్యాయవాదిగా ఆయన అందరికీ తెలుసు. అదే సమయంలో మార్గదర్శిపై న్యాయపోరాటం చేస్తున్న వాడిగా కూడా ఆయనను కొందరు చూస్తారు. ఇక ఆయన రాజకీయంగా పదవీ విరమణ చేశానని ప్రకటించారు. తాను ఇకపై రాజకీయాల్లో ఉండబోనని కూడా చెప్పారు. అయితే తనకు తెలిసిన విషయాలను పది మందికి చెప్పడంలో ముందుంటానని ఉండవల్లి చెబుతారు. అందులో భాగంగానే నెలలో రెండుసార్లు మీడియా సమావేశాలు పెట్టి ఏదో ఒక అంశంపై మాట్లాడుతుంటారు. స్వతహాగా న్యాయవాది కావడంతో ఆయన అనేక విషయాలపై అనర్గళంగా మాట్లాడటంలో దిట్ట. సబ్జెక్టుపై పట్టున్న వ్యక్తి కావడంతో ఆయన మాటే ప్రతి మాటకు విలువ ఉంటుంది. ప్రజల్లోకి బలంగా వెళుతుందని రాజకీయ పార్టీల నేతలు కూడా నమ్ముతారు. అందుకే ఉండవల్లితో కేవలం ఆ జిల్లా రాజకీయ నేతలే కాదు రాష్ట్ర స్థాయి నేతలు కూడా దూరంగా ఉంటారు. ఆయన ఒకవేళ విమర్శలు చేసినా దానిని మళ్లీ పెద్దది చేసుకోవడం ఎందుకనో? లేకుంటే ఉండవల్లి తమ వెంట పడతారన్న భయమో తెలియదు. కాని ఆయన చేసే విమర్శలకు కౌంటర్లు కూడా అతి తక్కువగా పొలిటికల్ లీడర్స్ నుంచి వినిపిస్తాయి. ఆయన ప్రధానంగా పోలవరం, రాష్ట్ర విభజన అంశాలపైనే ఎక్కువగా మాట్లాడుతుంటారు. చట్ట విరుద్ధంగా రాష్ట్ర విభజన జరిగిందని ఆయన సుప్రీంకోర్టులో పిటీషన్ వేశారు. దానిపై ఏపీ ప్రభుత్వం తరుపున న్యాయవాది విభజన ముగిసిపోయిన అధ్యాయంగా న్యాయస్థానంలో చెప్పడంతో ఆయనకు కోపమొచ్చింది. వెంటనే ప్రెస్ మీట్ పెట్టి జగన్ ప్రభుత్వంపై విమర్శలకు దిగారు. గతంలోనూ పోలవరం ప్రాజెక్టు విషయంలో కూడా జగన్ ప్రభుత్వంపై ఉండవల్లి చేసిన సీరియస్ కామెంట్స్ వైసీపీ ప్రభుత్వానికి ఇబ్బందిగా మారాయి. ఎవరి తప్పు ఉన్నా తాను నిక్కచ్చిగా చెబుతానని, అందులో ఎవరికీ మినహాయింపు ఉండదని ఉండవల్లి చెబుతుంటారు. యితే ఆయన మాటలను ప్రజలు నిజంగా పట్టించుకున్నారా? అంటే చెప్పలేని పరిస్థితి.ఎందుకంటే విడిపోయిన రాష్ట్రంపై న్యాయ పోరాటం చేయడాన్ని ఎవరూ పెద్దగా సీరియస్ గా తీసుకోవడం లేదు. న్యాయపరంగా వాదులాటల కోసమే తప్ప వాస్తవానికి దూరమైన అంశాన్ని ప్రజలు పరిగణనలోకి కూడా తీసుకోరు. ఆయన మేధావి కావచ్చు. లిటిగెంట్ అని ప్రత్యర్థులు అనొచ్చు. కానీ ఉండవల్లిని రాజకీయ పార్టీలు దగ్గరకు తీసుకోవు. అలాగని దూరం పెట్టవు. రిటైర్ అయిల ఆయన ఏ పనీ లేక ఏదో ఒకటి మాట్లాడుతున్నారని రాజకీయ పక్షాలు భావించి సైలెంట్ గానే ఉంటాయి. ఆయనను కెలుక్కునే సాహసాన్ని మాత్రం ఎవరూ చేయరు. అందుకే ఉండవల్లి వ్యాఖ్యలకు పెద్దగా కౌంటర్లుండవు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఉండవల్లికి డిమాండ్ బాగానే ఉంటుంది. కానీ ఆయన ఎన్నికల సమయంలో ఎవరిని టార్గెట్ చేస్తారన్న టెన్షన్ మాత్రం ప్రతి ఒక్కరిలో ఉంది. ముఖ్యంగా అధికార పార్టీ వైసీపీ ఉండవల్లి విషయంలో కొంత భయపడుతున్నట్లే

## విశాఖ వందే భారత్ కు ఆలస్యం

విశాఖపట్టణం, డిసెంబర్ 12, డచిన కొన్ని రోజులుగా విశాఖకు వందే భారత్ రైలు నడవబోతుంది అని ప్రచారం విస్తృతంగా సాగింది. వచ్చే నెలలోనే ఆ సెమి బుల్లెట్ ట్రైన్ వైజాగ్‌కు వచ్చేస్తుంది అని ఇక్కడి ఉత్తరాంధ్ర వాసులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కానీ అలాంటి వారికి గట్టిషాకే ఇచ్చింది కేంద్రం. కేంద్రం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న వందే భారత్ రైలు వైజాగ్‌కు రావడం లేదు. అది కేవలం సికింద్రాబాద్ నుంచి విజయవాడ మధ్య మాత్రమే తిరగబోతోంది. ఇంకా టైమింగ్స్ , టికెట్ ధరలు ఖరారు కాకపోయినా అతి త్వరలోనే వందే భారత్ ఎక్స్ ప్రెస్ హైదరాబాద్ నుంచి బెజవాడ మధ్య పట్టాలెక్కనుంది. హైదరాబాద్ నుంచి తిరుపతి మధ్య కూడా మరో వందే భారత్ ఎక్స్ ప్రెస్ తిరగనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ట్రైన్ రూట్‌పై అధికారిక సమాచారం లేకపోయినా... ఇది కూడా ప్రచారంగా చెబుతున్నారు. వందే భారత్ ఎక్స్ ప్రెస్‌లో ఒక్కోటి 16 బోగీలతో నడుస్తున్నాయి. ఒక్కో ట్రైన్ 1128 మంది ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేరవేస్తుంటాయి. ఏకంగా గంటకు 160 కిలోమీటర్ల స్పీడ్‌తో నడుస్తున్న ఈ రైళ్లు పట్టాలు ఆధునీకరించిన తర్వాత త్వరలోనే గంటకు 200 కిలోమీటర్ల స్పీడ్‌తో ప్రయాణించనున్నాయి. దీనివల్ల ట్రావెలర్స్‌క ఎంతో సమయం కలిసి రానుంది. అలానే ఈ వందే భారత్ ఎక్స్ ప్రెస్‌లో అత్యాధునిక సౌకర్యాలు లభిస్తున్నాయి. ఆటోమేటిక్ డోర్స్ , స్మోక్ అలారమ్స్ , సీసీ టీవీ కెమెరాస్, మోడరన్ టాయిలెట్స్ , వైఫై లాంటి ఫెసిలిటీస్ ఈ ట్రైన్‌లో ఉంటాయి. అయితే వందేభారత్ ట్రైన్స్‌కు తగినట్టుగా చాలినన్ని బోగీలు ఇంకా అందుబాటులోకి రాలేదు. సికింద్రాబాద్ నుంచి వైజాగ్ వరకూ వందేభారత్ ట్రైన్ నడపాలంటే అటూ, ఇటూ తిరిగే రెండు ట్రైన్స్ కావాలి. అదే సికింద్రాబాద్ నుంచి విజయవాడ వరకూ అయితే ఒకే ట్రైన్ ఇంటర్‌సిటీలా రెండువైపులా నడపొచ్చు. ఈ సమీకరణాల వల్లే ప్రస్తుతానికి సికంద్రాబాద్ నుంచి విజయవాడ వరకే వందే భారత్ ఎక్ప్రెస్ నడపబోతోంది రైల్వే. తగినన్ని బోగీలు అందుబాటులోకి వచ్చిన తర్వాత మాత్రమే దానిని వైజాగ్ వరకూ పొడిగించనున్నారు.

## తుఫాను నష్టం అంతా ఇంతా కాదు



తిరుపతి, డిసెంబర్ 12, బంగాళాఖాతంలో ఏర్పడ్డ మాండూస్ తుపాను ప్రభావంతో ఉభయ గోదావరి జిల్లాల్లో ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి. అకాల వర్షాలతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ పంట కాస్త ప్రకృతి వైఫరీతాల్యనుంచి గట్టెక్కిందనుకుంటున్న క్రమంలో తుపాను ప్రభావంతో అకస్మాత్తుగా వచ్చిపడ్డ అకాల వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల్లో కేవలం 30 శాతం మాత్రమే వరి పంటకు సంబందించి కోతలు పూర్తయ్యాయి.. మరో 20 శాతం చేలల్లో వరి పనలుగాను, గట్టుమీద కల్లాల్లో రాసులుగాను చాలా వరకు పంట ఉండిపోయింది. ఇక 50 శాతం వరకు కోతలు ఇంకా ప్రారంభించనేలేదు.. కోతలు ప్రారంభించని రైతులు వరకు పరవాలేదుకానీ కల్లాల్లోను, చేలల్లోనూ ఉండిపోయిన పంటకు సంబందించి రైతులు నష్టపోయే పరిస్థితి కనిపిస్తుంది. కొంతవరకు ఒబ్బిడి చేసుకున్న ధాన్యాన్ని బరకాల సాయంతో కప్పెట్టుకుని వర్షాలనుంచి పంటను కాపాడుకునే ప్రయత్నాలు చేశారు రైతులు. అయితే చేలల్లో పనల రూపంలో ఉండిపోయిన పంటపై ఆశలు వదులుకోవాల్సిందేనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో శుక్రవారం మధ్యాహ్నం నుంచి ఓ మోస్తారు వర్షాలు కురవగా శనివారం ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తునే ఉంది. పలు తీర గ్రామాల్లో అయితే భారీ వర్షాలు కురిశాయి. దీంతో లోతట్టు ప్రాంతాలు, పలు కాలనీలు జలమయం అయ్యాయి. లోతట్టు కమతాల్లోని వరి చేలన్నీ ముంపుకు గురవుతున్నాయ. దీనిపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.తీర గ్రామాల్లో మాండూస్ తుపాను ప్రభావంతో ఓ పక్క వర్షాలు కురుస్తుండగా తీరం వెంబడి ఈదురుగాలుల ప్రభావంతో చలిగాలులు బాగా పెరిగాయి.. దీంతో చలిగాలుల తీవ్రతకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఓ పక్క ఎడతెరిపి లేని వర్షాలు మరో పక్క చలిగాలులు ప్రజలు బయటకు వెళ్లేందకు భయపడే పరిస్థితి కనిపిస్తోంది.కాకినాడ ఉప్పాడ బీచ్ రోడ్డును అధికారులు తాత్కాలికంగా మూసివేశారు. మాండూస్ తుపాను ప్రభావంతో సముద్రం అల్లకల్లోలంగా మారడంతో తీరం వెంబడిసముద్రపు అలలు ఉవ్వెత్తున లేచి పడుతుండడంతో అలలు రోడ్డుమీదకు వస్తున్నాయి. దీంతో ఇది ప్రమాదకరంగా మారడంతో కాకినాడాఉప్పాడ రోడ్డును తాత్కాలికంగా మూసివేసినట్లు ప్రకటించారు. దీంతో రోడ్డుపై బండరాళ్లు అడ్డుగా వేయించి వాహనాల రాకపోకలను నిలిపివేయించారు తిమ్మాపురం పోలీసులు. ఇదిలా ఉంటే నేమాం అనే ప్రాంతం వద్ద అలల ఉధృతికి తీరం కోతకు గురైంది.బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర తుపాను మాండస్ గత అర్ధరాత్రి పుదుచ్చేరి, శ్రీహరికోట మధ్య మహాబలిపురం సమీపంలో తీరం దాటినట్లుగా వాతావరణ అధికారులు తెలిపారు. నెల్లూరు జిల్లా వ్యాప్తంగా చెరువులు అలుగులు దాటి పారుతున్నాయి. జిల్లాలోని వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. పలు గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితి సమీక్షిస్తున్నారు. జిల్లా అధికారులు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఫిర్యాదులు స్వీకరిస్తున్నారు. పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి అవసరం ఉన్నవారిని అక్కడికి తరలిస్తున్నారు.సోమశిల గేట్లు ఎత్తివేత..ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పెన్నాకు నీరు ఎక్కువగా వస్తోంది. దీంతో సోమశిల నిండుకుండలా మారింది. పూర్తి నీటిమట్టం 72టీఎంసీలు కాగా ప్రస్తుతం సోమశిలలో 69టీఎంసీల నీరు నిల్వ ఉంది. దీంతో ఆరు గేట్లు ఎత్తివేసి నీటిని కిందకు వదులుతున్నారు. పెన్నాకు వరదనీరు భారీగా విడుదల చేస్తుండటంతో పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు అధికారులు.నెల్లూరు జిల్లాతోపాటు, దక్షిణ కోస్తాలో కూడా పంటనష్టం అధికంగా కనపడుతోంది. ప్రస్తుతం ఇక్కడ వరినాట్ల దశలో ఉంది. అటు బాపట్ల, గుంటూరు, ఉభయగోదావరి జిల్లాల్లో మాత్రం వరికోతల దశలో ఉంది. కొంతమంది వడ్లను కల్లాల్లోనే ఉంచారు. రోడ్లపై ఆరబోశారు. వారంతా ఇప్పుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.దక్షిణ కోస్తాపై తుపాను ప్రభావం ఊహించినదానికంటే ఎక్కువగానే కనపడుతోంది. తుపాను తీరం దాటే సమయంలో పెద్దగా వర్షాలు లేవు కానీ, తీరం దాటిన తర్వాత మాత్రం వానలు దంచి కొడుతున్నాయి. ముఖ్యంగా చలిగాలులు పెరిగాయి. బయటకు రావాలంటేనే ప్రజలు వణికిపోతు న్నారు. అటు రాయలసీమలో కూడా వర్షాలు పడుతున్నాయి. శనివారం పూర్తిగా వర్షాలు పడతాయని అంచనా. అటు ఆదివారం కూడా వర్షాలు పడే అవకాశముందని వాతావరణ విభాగం అధికారులు చెబుతున్నారు.వైసీపీ నేతల గడప గడప కార్యక్రమాలకు తుపాను అడ్డుపడింది. నాయకులంతా తుపాను కారణంగా గడప గడప వాయిదా వేసుకున్నారు. టీడీపీ నేతల ఇదేం ఖర్మ కూడా వాయిదా పడింది. ప్రస్తుతం నాయకులంతా సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. అధికారులతో కలసి వారు సమీక్షలు నిర్వహిస్తున్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు.





# వైకాపాలో చేరికలు

విశాఖపట్నం ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి అన్ని వర్గాల వారు ఆకర్షితులై పార్టీలో చేరుతు న్నారని టిటిడి చైర్మన్, వైఎస్సార్ సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వై.వి.సు బ్బారెడ్డి చెప్పారు. విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గంలోని జనసేన, బిజెపిల నుంచి వైఎస్సార్ సిపిలోకి చేరిన కార్య కర్తలను మద్దిలపాలెంలోని పార్టీ కార్యా లయంలో జరిగిన కార్యక్రమంలో కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల వారికి మేలు చేకూర్చేలా పథకాలు ప్రవేశపెడుతు న్నారని ప్రశంసించారు. ప్రతి ఇంటికి ఆసరా ఇచ్చేలా చేపడుతున్న సంక్షే మానికి తమ వంతుగా ప్రజలు 175 స్థానాల్లో విజయాలనిచ్చి ముఖ్యమం త్రిని ఆశీర్వదించాలని కోరారు. కార్య క్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు పంచ కర్ల రమేష్ బాబు, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి బహిరంగ సభను విజయవంతం చేయండి

**ఉప్పు రామ్ కిషన్**

రామడుగు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ బైంసా నుండి కరీంనగర్ వరకు చేపట్టిన ఐదవ విడత ప్రజా సంగ్రమ యాత్ర ఈనెల 15న కరీంనగర్ లోని ఎస్ ఆర్ ఆర్ కళాశాల మైదానంలో ముగింపు సభ నిర్వహిస్తున్నామని ఇట్టి సభను విజయవంతం చేయాలని జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉప్పు రామ్ కిషన్ కోరారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇన్చార్జి రవీందర్, ఎడవల్లి రాజిరెడ్డి, వంచ శ్రీకాంత్ రెడ్డి, ఏశ తిరుపతి, ఎడమ సాయి కృష్ణారెడ్డి, బూత్ కమిటీ అధ్యక్షులు మంచి కట్ల మహేష్, కోతి రాము, బందెల నవీన్, పన్యాల ప్రశాంత్, మధుక, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

కాకినాడ కాకినాడ జిల్లా రమణయ్యపేట రాయుడుపాలెం అంగన్వాడీ కేంద్రంలో నారాయణ సేవ అధ్యక్షురాలు ఎం. వరలక్ష్మి సౌజన్యంతో వృద్ధులకు దుప్పట్ల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజ సేవలో ప్రధానమైనది మానవసేవని తోటి మనిషికి సేవ చేయడంలో కలిగే ఆనందం ఎనలేనిదని అన్నారు. పరులకు సేవ చేయడం లేదా సహకరించడం లో కలిగే సంతృప్తి కంటే గొప్పది ఏదీ లేదని అన్నారు. ఆ దిశగానే ప్రతి ఏటా శీతాకాలంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా వేసవికాలంలో పాదరక్షలు, విసనకర్రలు, మజ్జిగ అందజేస్తున్నట్లు వరలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రేలంగి బాపిరాజు, అంగన్వాడీ కార్యకర్త పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# ఉరుకుంద ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పదవికి ఆర్ నాగరాజు గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నిక

కౌతాళం కౌతాళం మండలం పరిధిలోఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయం నూతన పాలకమండలినీ ఎన్నుకున్నారు. ట్రస్ట్ బోర్డ్ చైర్మన్గ ఆ నాగరాజ్ గౌడ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్ఆరు. ఈ మేరకు ఉరుకుంద గ్రామంలో ప్రమాణ స్వీకారం ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతులుగా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, వై ప్రదీప్ రెడ్డి, నాలుగు మండలాల వైఎస్ఆర్సిపి నాయకులు హజరయ్యారు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ దేవాలయం కొరకు అహర్నిశలు పాటుపడాలని వీరన్న స్వామి దేవాలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దేవాలయ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు,అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నూతన ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ నాగరాజు గౌడ్ మాట్లాడుతూ నన్ను నమ్మి ఈ పదవిని అప్పగించిన బాలనాగి రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. అహర్నిశలు కష్టపడి దేవాలయ అభివృద్ధికి పాటుపడతానని ఈ పదవికి న్యాయం చేస్తారని మాట ఇచ్చారు అనంతరం సభ్యులు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అన్ని వర్గాలకు న్యాయం చేస్తూ స్థానమానాలు కల్పించిన వై బాలనాగ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ప్రదీప్ రెడ్డి, బాపురం గుర్నాథ్ రెడ్డి, ప్రధాన అర్చకులు వీరయ్య స్వామి, ఎంపీపీ అమరేష్, జడ్పిటిసి రాధా ప్రియదర్శిని, అబ్దుల్ సమద్, సర్పంచ్ పాల్ దినకర్, వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి మంత్రాలయం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,గ్రామ ప్రజలుపెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండాలి

సర్పవరం ఆర్థిక తారతమ్యత లేకుండా ప్రజలందరికీ ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండాలని డాక్టర్ వేదుల శ్రీరామ శర్మ పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్ లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో సార్వత్రిక ఆరోగ్య కవరేజ్ దినోత్సవం పురస్కరించుకుని జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సార్వత్రిక ఆరోగ్య కవరేజ్ అంటే ఆర్థిక పరిస్థితితో సంబంధం లేకుండా ప్రజలందరికీ అవసరమైనప్పుడు అన్ని ఆరోగ్య సేవలు ఎల్లవేళలా అందుబాటులో ఉండటం అన్నారు. ఇటీవల వచ్చిన కరోనా వైరస్ ప్రభావం వలన పలు మధ్యతరగతి కుటుంబాలు ఆసుపత్రుల ఖర్చులు నిమిత్తం ఉన్న కొద్దిపాటి ఆస్తులను, బంగారాలను అమ్మి పేదవారు అయ్యారని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడం ప్రభుత్వ బాధ్యతని అన్నారు. మన రాష్ట్రంలో ఇటీవల ప్రారంభం కానున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ఎంతో మంచి ఫలితాలను ఇస్తుందని అని అన్నారు. దీనివలన పేద మధ్యతరగతి కుటుంబాల ఇంటి వద్దకే వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. అయితే దీనికి చిత్తశుద్ధి అవసరమన్నారు. అదేవిధంగా బడ్జెట్లో ప్రజారోగ్యానికి నిధులు కేటాయింపు పెంచాలని ,అధికంగా జనరిక్ మందుల దుకాణాలను ఏర్పాటు చేయాలని డాక్టర్ వేదుల తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, చింతపల్లి సుబ్బారావు, రాజా, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో బీఆర్ఎస్ ఎంట్రీ ఇస్తే ఎవరికి దెబ్బ పడుతుంది!

అమరావతి డిసెంబర్ 12 ఇంకా ఏపీలో అడుగు పెట్టని బీఆర్ఎస్ విషయంలో ఎవరికి వారు లెక్కలేసుకుంటున్నారు. రాజకీయ లాభాలను కూడా సరి చూసుకుంటున్నారు. ఇక బీఆర్ఎస్ ఏపీలో ఎంట్రీ ఇస్తే ఎవరికి దెబ్బ పడుతుంది అన్న చర్చ కూడా ముందుకు వస్తోంది. వీటికి జవాబు వైసీపీ సీనియర్ నేత ప్రభుత్వ సలహాదారు సజ్జల రామక్రిష్ణారెడ్డి ఇచ్చేశారు.ఏపీలో బీఆర్ఎస్ పోటీ చేయడం మంచిది అని ఆయన అనడం ఈ సందర్భంగా గమనార్హం. అదే టైం లో ఏపీలో బీయారెస్ తరపున మద్దతుని కేసీయార్ కోరితే అపుడు తమ పార్టీ ఆలోచన చేస్తుంది అని సజ్జల చెప్పడం కూడా ఆసక్తిని గొలిపే విషయం. ఎందుకంటే బీయారెస్ ఏపీలో ఎంట్రీ ఇవ్వడం అంటూ జరిగితే దాని వల్ల వైసీపీకే మేలు అని ఒక వైపు చర్చ సాగుతూండగా దానికి ఊతమిచ్చేలా సజ్జల చేసిన ఈ కామెంట్స్ మరింతగా కొత్త చర్చకు ఆస్కారాన్ని ఇస్తున్నాయి.పైగా కేసీయార్ మద్దతు అడితే జగన్ ఆలోచించి నిర్ణయం తీసుకుంటారు అని సజ్జల చెబుతున్నారు తప్పు కాదు కుదరదు అని ఎక్కడా ఖండించకపోవడం విశేషం. పైగా ఏపీలో చూస్తే ఏ ఒక్క విపక్షంతో వైసీపీకి పొడ గిట్టే సీన్ లేదు. కానీ కేసీయార్ బీయారెస్ తో అలా కాదు కేసీయార్ జగన్ ల మధ్య ఉనన్ తెర వెనక దోస్తీ అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం అంటారు. అయినా బీయారెస్ తో ఏపీలో వైసీపీ పొత్తు పెట్టుకుంటే అది రాజకీయంగా ఎవరికి ఎంత లాభం అన్నది కూడా చూడాల్సి ఉంటుంది అని అంటున్నారు.ఇక మరికొన్ని విషయాల్లో కూడా సజ్జల క్లారిటీ ఇచ్చారు. కర్నాటకలో తమ పార్టీ పోటీ చేస్తుందని ఈ మేరకు అక్కడ సీనియర్ నేత గాలి జనార్ధనరెడ్డితో చర్చలు కూడా పూర్తి అయ్యాయని అన్న దాని మీద ఆయన మాట్లాడారు. వైసీపీ పూర్తిగా ఏపీకే అంకితం అయిన పార్టీ అని ఆయన అన్నారు. ఏపీలో సంక్షేమం అభివృద్ధి తమకు కావాలని ఆయన చెపుకొచ్చారు. పొరుగు రాష్ట్రాల్లో పోటే అంటే ముందుగా తెలంగాణాలోనే పోటీ చేయవచ్చు కదా. అలాగే తమిళనాడులో కూడా పోటీకి దిగవచ్చు కదా అని ఆయన కొత్త పాయింట్ తీశారు.ఎవరో భుజాలు ఎక్కి వారితో పొత్తు పెట్టుకుని వారి మద్దతుతో పోటీ చేయడం కొన్ని సీట్లు తెచ్చుకోవడం అనంది వైసీపీకి ఇష్టం లేని వ్యవహారం అని సజ్జల అంటున్నారు. ఇతర పార్టీలతో పొత్తులు పెట్టుకుని అధికారంలోకి వచ్చే ఆలోచన ఏదీ తమకు లేదని సజ్జల చెబుతున్నారు. అంటే కేవలం ఏపీ తప్ప మరే చోట వచ్చే ఎన్నికల్లో వైసీపీ పోటీ చేయదు అని ఆయన చెప్పినట్లు అయింది. ఇక ఇదే సమయంలో ఆయన సమైక్యాంధ్రా గురించి కూడా మళ్లీ కామెంట్స్ చేశారు.ఉమ్మడి ఏపీ అలాగే ఉండాలని సమైక్యాంధ్రాకే ఓటేసిన పార్టీ తమదని ఆయన గుర్తు చేశారు. అదే టైంలో ఏపీ రాష్ట్ర విభజన సరైన పద్ధతిలో జరగలేదు అని సజ్జల కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంతకాలం ఇదే మాటను మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ చెబుతూ వచ్చారు. ఇపుడు ఇదే మాటను సజ్జల కూడా అంటున్నారు అంటే ఇది ఏమైనా ఎన్నికల వ్యూహంలో భాగమా అన్న చర్చ కూడా వస్తోంది

# ఉద్యోగ ధర్మాన్ని క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా నిర్వర్తించాలి



కడప కలెక్టరేట్ డిసెంబర్ 12 : ఉద్యోగ ధర్మాన్ని క్రమశిక్షణ, బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని ప్రభుత్వం కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సూచించారు.సోమవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో.. కారుణ్య నియామకం ద్వారా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు పొందిన 25

**జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు**

మందికి ఉద్యోగ నియామక పత్రాలను జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అందజేశారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఏపీఎస్ ఆర్టీసీ నుండి 21 మంది, వివిధ సచివాలయాల నుండి వచ్చిన నలుగురికి కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగాలు పొందిన వారు ఉద్యోగ ధర్మాన్ని క్రమశిక్షణ, బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని, ఇంట్లో పెద్దదిక్కుగా వ్యవహరిస్తూ ఇటు ఉద్యోగ ధర్మాన్ని, అటు ఇంటి బాధ్యతలను మరువకుండా.. నిబద్ధతతో.. విధులు నిర్వహించాల న్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని.. ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం రెండేళ్ల ప్రొబేషన్ పీరియడ్ లో.. ప్రభుత్వ ఉద్యోగిగా మీరు నిర్వర్తించగలిగే.. విధులపై పూర్తి స్థాయి అవగాహన పెంచుకోవా లన్నారు. ఎక్కడా కూడా అక్రమార్జనకు పాల్పడకుండా.. సక్రమమైన మార్గంలో నడుస్తూ.. క్రమశిక్షణ, బాధ్యతాయుతంగా మీరు చేసే ఉద్యోగంలో గౌరవాన్ని పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో.. డిఆర్వో గంగాధర గౌడ్, కలెక్టరేట్ ఏ.ఓ. విజయ్ కుమార్, ఏపీఎస్ ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారి పి. గోపాల్ రెడ్డి, పర్సనల్ ఆఫీసర్ కె. రవి, తదితరులు పాల్గొన్నారు

# అలివి వలలతో సన్న చేపలు పట్టే పెద్ద మాఫియా



**నిషిద్ధ అలిగి వలలతో చిన్న చేపల వేట..**

**సాలువలల మత్స్యకారుల జీవితరతో చెలగాటం**

**మత్స్య సంపదను కొల్లగొడుతున్న మధ్య దళారీ మాఫియా**

**సాలు వలల మత్స్యకారులు జీవనోపాధిలేక అలమట్టిస్తున్న..?**

**కృష్ణా నదిలో చిన్నచేపల దందా..**

**నిషిద్ధ అలివి వలతో చేపల వేట**

నందికొట్కూర్ డిసెంబర్ 12( తెలుగు రాష్ట్రాల్లో ప్రవహిస్తున్న కృష్ణానది పరివాహక ప్రాంతమైన శ్రీశైలం బ్యాక్ వాటర్ లో మత్స్య మాఫియా కృష్ణా నది తీరాన్ని అడ్డగా మార్చుకొని వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగించడం ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమే? మత్స్య సంపదను మధ్య దళారులు సుదూర ప్రాంతాల నుండి చేపల వేట చేసేందుకు కూలీలను ఇక్కడికి తరలించి వారితో నిషిద్ధ వలలతో చేపల వేట కొనసాగించడం సహించలేని చర్య అని సాలువలన మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాలువలల చేపల వేట చేసుకునే దాదాపుగా వేలాది మంది లైసెన్సులు ఉండి కూడా ఏమి చేయలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇతర ప్రాంతాల తరలించుకొని వచ్చినటువంటి ఒక్కొక్క కూలికి ప్రతిరోజు రెండు పూటల భోజనం మాత్రమే పెట్టి 300 నుండి 500 కూలీ ఇస్తామని ఇక్కడికి వచ్చిన అనంతరం వారికి రెండు పూటల భోజనం పెట్టి వారితొ రోజు 20 గంటలు పని చేయించుకోవడమే వారి హుకుం... పని చేయని కూలీలకు.. చెప్పిన మాట వినని వారికి వారి దండననే వేరు.. కొట్టడమే కాకుండా భోజనం పెట్టకుండా హింసిస్తున్నట్లు తెలుస్తోంది. శ్రీశైలం బ్యాక్ వాటర్ నందికొట్కూరు మండలం శాతనకోట నుండి పగిడ్యాల,కొత్త పల్లి మండలం జనాల గూడెం వరకు దాదాపుగా చాలా వలలతోనే గుడారాలు వేసుకొని చేపల వేట చేసేవారికి అక్కడికే నిత్యవసర వస్తువులు సకల సౌకర్యాలు అందించి దోచుకుంటున్న మధ్య దళారీ మాఫియా అని ఉపాధి కోల్పోయిన మత్స్యకారులు తెలియజేస్తున్నారు. నీటిముంపు పరివాహక ప్రాంతాల గ్రామాల చుట్టూ డిసెంబర్ నెల నుండి మొదలుకొని మే నెల చివరి దాకా చేపల మాఫియా నాటు సారా. అక్రమ మద్యం ఇలా ఎన్నో చేపల వేట ముసుగులో కొనసాగించడం వారి వృత్తిగా మారిందని తెలియజేయడం జరుగుతుంది. సాలువలలతో చేపల వేట చేసుకుని మత్స్యకారులు ఈ మాఫియాకు ఎదురు పడలేక గ్రామాలలోనే రైతు కూలీ చేసుకుంటూ బతుకుతున్నామని వారంటున్నారు. గ్రామానికి ఒక లీడర్గా ఏర్పాటు చేసుకొని వారికి నచ్చిన తీరులో వారు వ్యవరించుకోవడమే తప్ప ఇతరులు ఉపాధి కోల్పోతున్నారు అనే విషయాన్ని మరిచి... చిన్నక్కకు.. చారనా అంటే... పెద్దక్కకు.. బారానా.. అని గ్రామం లో ఉన్న వ్యాపారస్తుడు (పావుల) తీసుకుంటే.. గ్రామాల్లో ఉన్న వ్యాపారస్తుల ద్వారా విరికి తెలియకుండానే సూదుర ప్రాంతాల నుంచి వచ్చిన చిన్న చేపలు తరలించుకోని వెళ్లే పెద్ద మాఫియా (ముప్పవులా) దండుకేళ్ళుతుంటే కాపాడాల్సిన అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరించడం ప్రతి ఒక్కరూ గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మత్స్యకారులు బహిరంగంగానే చర్చించుకోవడం ఒక్కింత ఆచార్యాన్ని కలిగిస్తుంది. తినడానికి తిండి లేక పస్తులు ఉండాల్సిన రోజు ఏర్పడిందని వారి ఆవేదన. ఇక్కడి గ్రామాల్లో నివసిస్తున్నట్టు వంటి నిరుపేద మత్స్యకారులకు ఉపాధి లేకుండా ఎక్కడి నుంచో వచ్చినటువంటి మత్స మాఫియా తరలించుకోపోవడం ఇక్కడ ఉపాధి లేకుండా చేయడం. సంబంధిత అధికారులకు అలివి వలల దళారుల నుండి ఎప్పటికీ కప్పుడు మధ్య దళారుల నుండి చేతివాటం మూర్తుండడంతో పట్టించుకునే నాధుడే కరువయ్యాడని మేము ఎవరికీ చెప్పుకోవాలో ఏ మాత్రం అర్థం కావడం లేదని మత్స్యకారుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు రాత్రి పది గంటల నుండి 12 గంటల ప్రాంతంలో బొలేరో వాహనాల్లో సన్న చేపలను తరలించడం జరుగుతుంది. ఇక్కడ ఉన్నటువంటి చిన్న మాఫియా మన నందికొట్కూరు ప్రాంతమైన నరిహద్దు జూపాడు బంగ్లా. బ్రాహ్మణకొట్కూరు వరకు సాగనంపే బాధ్యత వీరిదని వారు తెలియజేశారు. ఏది ఏమైనప్పటికీ సంబంధిత అధికారులు నాయకులు ప్రత్యేక చర్యలు చేపట్టి నిజమైన మత్స్యకారులకు ఉపాధి కల్పిస్తారా..? వారు కూడా వారితో స్నేహం ఏర్పరచుకొని మా కడుపు కొడతారో.? వేచి చూద్దామని వారు తెలియజేశారు.. ముఖ్యంగా గత రెండు రోజుల క్రితం కొవ్వూరు నుంచి వచ్చిన చేపల వేట చేసే కూలీలు కూలీ ఇవ్వడం లేదు భోజనం పెట్టడం లేదు అని నందికొట్కూరుకు చేరుకున్న వారిని మళ్లీ మధ్యదలర్లు వారికి వెనక్కి తీసుకు వెళ్లడం జరిగిందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు అలివి వలన నిషేధానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటాం.. భరత్ శ్రీశైలం బ్యాక్ వాటర్ లో నిషేధిత అలివేలులతో చేపల వేట కొనసాగించే వారిపై చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని ప్రస్తుతం వివిధ మండలాలలోని పోలీస్,తాసిల్దార్, అభివృద్ధి అధికారి, ఫిషరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులకు, వీఆర్వోలకు, సమాచారం ఇవ్వడం జరిగింది. వారి సహకారంతో త్వరలోనే చర్యలు చేపడతామని అలివి వలలతో చేపల వేట కొనసాగిస్తే వలలను సిజ్ చేసి కేసులు నమోదు చేస్తామని మత్స్య అభివృద్ధి అధికారి భరత్ తెలియజేశారు.



# ఎన్ఎస్పి రికార్డుల చోరీ కేసు..

**ఇద్దరు మహిళలు అరెస్టు**

నూజివీడు చిత్తు కాగితాలు ఎరుకుంటూ ఎన్ఎస్పి కార్యాలయ రికార్డులు చోరీ కేసులో ఇద్దరిని పట్టణ పోలీసులు అరెస్టు చేసారు. నూజివీడు ఎన్ఎస్పి కార్యాలయం హెచ్2 ఓల్డ్ క్వార్టర్స్ లో రికార్డు రూమ్లో రికార్డులు చోరీకి గురైన వైనం తెలిసిందే. నూజివీడు పట్టణ పోలీస్ స్టేషన్లో సూపర్డెంట్ ఇంజనీర్ పిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సాంకేతిక పరిజ్ఞానంతో చిత్తు కాయితాలు ఏరుకునే కటారీ బేజమ్మ (41),గుర్రం ధనమ్మ (37) లను అదుపులోకి తీసుకుని విచారించి రికార్డులు రికవరీ చేసారు. నిందితుల ఎన్ఎస్పి కార్యాలయ రికార్డులు స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసి కోర్టులో హాజరపరుస్తామని డిఎస్పీ అశోక్ కుమార్ గౌడ్ వెల్లడించారు. ముద్దాయిల ఇరువురు గవర్నమెంట్ రికార్డులను దపదపాలుగా పాత పుస్తకాల షాపుల్లో అమ్మినట్లు విచారణలో తేలింది. పాత పుస్తకాలు షాపుల్లో అమ్మిన పాత రికార్డులను సాధ్యమైనంతవరకు రికవరీ చేసామని అయన అన్నారు. ర్

# కుమారుడిపై జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేసిన మాజీ ఎమ్మెల్యే భార్య

అమలాపురం తమ కుమారుడు పులపర్తి రవిబాబు వేధింపుల నుండి తనను, తన నలుగురు కుమార్తెలను కాపాడాలని పి.గన్నవరం మాజీ ఎమ్మెల్యే దివంగత పులపర్తి నారాయణ మూర్తి భార్య పులపర్తి వెంకటలక్ష్మి జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేసారు. భర్త చనిపోయిన వెంటనే తన దగ్గర ఉన్న కారు తీసుకువెళ్లిపోయాడంటూ ఎస్పీకి ఫిర్యాదుచేసారు. తనను తన కుమార్తెలను మానసికంగా వేధిస్తున్నారని ఎస్పీ సుధీర్ కుమార్ రెడ్డికి ఫిర్యాదుచేసారు. పి.గన్నవరం పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఎస్పీకిచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే శ్రీధర్ బాబు చొరవతో బస్సులు నడిపేందుకు ముందుకు వచ్చిన ఆర్టీసీ

మంథని మంథని నియోజకవర్గం లోని మల్హార్ రావు మండలం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కలిపినందున భూపాలపల్లి నుండి మల్హార్ రావు మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి బస్సు సర్వీసులు నడుపాలని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు భూపాలపల్లి బస్సు డిపో మేనేజర్ కి లేఖ రాశారు. ఈ లేఖకు స్పందించిన డిపో మేనేజర్ సోమవారం నుండి తాడిచెర్ల గ్రామానికి బస్సు సర్వీసులు నడుపుతామని, ప్రతిరోజు ఉదయం నుండి భూపాల్ పల్లి నుండి తాడిచెర్ల, హన్నకొండ నుండి భూపాల్ పల్లి, తాడిచెర్ల నుండి భూపాల్ పల్లి వరకు బస్సులు నడుపుతున్నామన్నారు. మొదటి ట్రిప్- భూపాలపల్లి- 8:00/8:20, తాడిచెర్ల - 9:50/10:00 ,భూపాలపల్లి- 11:30/11:40, హనుమకొండ- 13:10 /14:00, భూపాలపల్లి - 15:30 /15:45, తాడిచెర్ల - 17:15 / 17:30, భూపాలపల్లి - 19:00 కి పై విధంగా బస్సులు బయలుదేరుతాయని భూపాలపల్లి డిపో మేనేజర్ తెలిపారు..

# విద్యార్థులతో సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శన..సుభన్



నందికొట్కూరు డిసెంబర్ 12)పగిడాల మండలం లో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఏపీ మోడల్ స్కూల్ పగిడ్యాల నందు ఎంపీపీ శ్రీమతి మండల మల్లేశ్వరి మాజి జెడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న, హౌసింగ్ బోర్డ్ డైరెక్టర్ గంగిరెడ్డి రమాదేవి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుజన, ఎంఈఓ సుభాన్ మరియు ఇతర పాఠశాల ప్రధానోపాధ్యాయులు అందరు పాల్గొని సోమవారం నాడు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి మాట్లాడుతూ ఈ సైన్స్ ఫెయిర్ అట్టహాసంగా ప్రారంభించడంలో అందరూ మాట్లాడుతూ మూఢనమ్మకాలను నమ్మకుండా విద్య. విద్యలో వైజ్ఞానిక తత్వాన్ని పెంపొందించుకోవాలని శాస్త్రపరంగా నిరూపణలు ఉంటేనే నమ్మాలని సైన్స్ ని నమ్మాలని బోధించడం జరిగింది. పగిడ్యాల మండలంలోని ఎనిమిది పాఠశాలలు ఒక్కొక్క పాఠశాల నుండి 5 సైన్స్ ప్రయోగాలను తీసుకురావడం జరిగింది. 45 సైన్సు ప్రయోగాలను ఐదిటిని సెలక్షన్ చేసి జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుందన్నారు. విద్యార్థులంతా తమ తమ ప్రదర్శనలను చక్కగా ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ ఆనందరావు. సందర్శించడం జరిగింది. కార్యక్రమం చూసి ప్రత్యేకంగా ప్రశంసించడం జరిగింది.

# ఇదేం కర్మ బాగంగా ప్రచారం

గోల్లోరి ప్రసాద్(డుంబ్రిగుడ ")డుంబ్రిగుడా మండలంలోని కితలంగి పంచాయతీ వయ్యా గ్రామంలో ఇదేం కర్మ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గోల్లోరి ప్రసాద్ ఇంటింటికి తిరుగుతూ ప్రజలతో మామేకమై సమస్యలు అడిగి తెలుసుకున్నారు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన ఇదేం కర్మ ద్వారా ప్రభుత్వ వైఫల్యం వల్ల రాష్ట్రం అభివృద్ధి కుంటిపడింది ప్రజల వద్ద వెళ్తున్నారు దానిలో బాగంగా కార్యకర్తలు నాయకులు కలిసి ఇంటినీటి తిరిగి ప్రజలకు చైతన్య పరుస్తున్నమని గోల్లోరి ప్రసాద్ తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కొర్ర మధు వంతల నర్సింగ్ తాంగుల జైరాం గోల్లోరి దాన్నేరావు కార్యకర్తలు పాల్గొన్నారు



# ప్రభుత్వం నిర్వహించే ఇంటర్మీడియట్ అఫర్లీ పరీక్షలను వాయిదా వేయాలి

## మాండస్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో విద్యార్థులకు సహాయక చర్యలు వేగవంతం చేయాలి

### ఏఐఎస్ఎఫ్ నాయకుల డిమాండ్

బద్వేలు ( విభారె) బద్వేలు సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ ఏరియా కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 12వ తేదీ నుంచి నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ ఆఫర్లు పరీక్షలను మాండూస్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో వాయిదా వేయాలన్నారు. డిసెంబర్ 8వ తేదీ నుంచి ప్రారంభమైన మాండూస్ తుఫాన్ లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమై అక్కడ నివాసముండే విద్యార్థులకు రాకపోకలు స్తంభించడంతో విద్యార్థులు కళాశాలలకు రాలేనటువంటి పరిస్థితులు ఉ న్నాయన్నారు. వర్షం ప్రతిరోజు ఎడతెరిపు లేకుండా పడడం వల్ల వాగులు వంకలు నీటి శాతం అధికమై వరదలు పరవళ్ళు తొక్కుతున్నటువంటి ప్రమాదాలు అధికంగా కనిపిస్తున్నాయన్నారు. కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ సహాయక చర్యలే అందలేని పరిస్థితి ఇలాంటి వైనం జరుగుతున్న నేపథ్యంలో కళాశాలలకు విద్యార్థులను పంపించడానికి తల్లిదండ్రులు ఎంతగానో సంకోచిస్తు భయభ్రాంతులకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఇబ్బందులను గుర్తించి తల్లిదండ్రుల ఆవేదన అర్థం చేసుకొని సానుకూలంగా స్పందించి మాండూస్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఇంటర్మీడియట్ ఆఫర్లీ పరీక్షలను కొద్ది కాలం పాటు వాయిదా వేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ గా డిమాండ్ చేశారు.గమనిక:- మాండూస్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లోని విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే సహాయక చర్యల్లో అఖిల భారత విద్యార్థి సమాఖ్య కూడా భాగస్వామ్యం అయ్యి వారి వంతు సాయాన్ని కృషిని అందిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్ రవి పట్టణ సహాయ కార్యదర్శి బన్నీ హితేష్ పట్టణ ఉపాధ్యక్షులు పాలకొండలు తదితరులు పాల్గొన్నారు.

# అర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం.. ఆర్థర్

నందికొట్కూరు, డిసెంబర్ 12 ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించడం సురక్షితమైన ప్రయాణమని నందికొట్కూరు నియోజకవర్గ శాసనసభ్యులు తోగూర్ ఆర్థర్ ఈ సందర్భంగా మంగళ వారం నాడు నందికొ ట్కూరు పట్టణంలోని ఆర్టీసీ డిపో యందు నందికొట్కూరు-



కర్నూలు కొత్త బస్సు సర్వీసును ప్రారంభించి ప్రజల సేవార్థమై అంకితం చేసిన మన నందికొట్కూరు శాసనసభ్యులు తొగురు ఆర్థర్ కార్యక్రమంలో ఆర్టిసి డిపో మేనేజర్ శ్రీ మోహన్ రావు, నందికొట్కూరు వైసీపీ నాయకులు ఉండవల్లి ధర్మారెడ్డి, తమ్మడపల్లి విక్టర్, మొల్ల జాకీర్ హుస్సేన్, సగినేల. ఉసేనయ్య ఇనాయతుల్లా, చందమాల బాలస్వామి, ఇతర వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# నకిలీ స్టాంపులతో రికార్డు తారుమారు 161 ఎకరాలకు ఎసరు



నంద్యాల :-పాణ్యం మండలం పిన్నాపురం గ్రామంలో . రూ 14 కోట్ల విలువైన 161 ఎకరాల పొలాన్ని కాజేయడానికి యత్నించిన గ్యాంగ్ లో ఉన్న ముగ్గురిని ఆదివారం అరెస్టు చేసామని నకిలీ స్టాంపులతో, రికార్డులను తారుమారు చేసిన ఆర్ఐ ఆవుల శేషాద్రి పరారిలో ఉన్నారని తొందరలో అరెస్టు చేస్తామని ఎస్పీ రఘువీరారెడ్డి తెలిపారు. సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఎస్పీ రఘువీరారెడ్డి మాట్లాడుతూ నంద్యాలలోని ఎస్.బి. ఐ. కాలనీ, ఎన్జీవో కాలనీ, రైతు నగర్ ప్రాంతాల్లో భూ కబ్జాకు పాల్పడ్డ నలుగురు సభ్యులు అరెస్టు నకిలీ ముద్రలను ఉపయోగించి అర్ యస్ ఆర్ . 1908 రికార్డు లో ట్యాంపరింగ్ చేసిన మొత్తం విస్తీర్ణం 161 ఎకరాలు, దాని విలువ సుమారు 14 కోట్లు కాజేయాలని కుట్ర పన్నిన ముఠా లోని ముగ్గురు సభ్యులు అరెస్టు చేశారు. 1. భూమని నాగేశ్వర రావు, వయస్సు 42 సం.లు, తండ్రి లేట్ పెద్ద సుబ్బరాయుడు, కులం; గొల్ల, ఒండుట్ల గ్రామం, గడివేముల మండల, నంద్యాల జిల్లా, 2. గువ్వల వెంకట రమణ, వయస్సు 45 సం;లు, తండ్రి లేట్ వెంకటేశం, కులం, బోయ,పిన్నాపురం గ్రామం, పాణ్యం మండల, నంద్యాల జిల్లా.3. కొట్టం వెంకట రమణ, వయస్సు 45 సం?లు, తండ్రి, నాగన్న, కులం, మాదిగ, వాస్సము గ్రామం, సంజామల మండల, నంద్యాల జిల్లా. పాణ్యం మండలం పిన్నాపురం గ్రామం వి ఆర్ ఓ అయిన వనమోజ విజయ్ శ్రీనివాస్, వయస్సు 28 సంలు, తండ్రి ; సీతారామయ్య 6.12.2022 వ తేదీన పాణ్యం పోలీసు స్టేషన్ కు వచ్చి పిన్నాపురం గ్రామమునకు చెందిన ఆర్ యస్ ఆర్ -1908 రికార్డులో నకిలీ సిల్లు వేసి ట్యాంపరింగ్ చేసి ఉ ఒడడం గమనించి పాణ్యం పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసినాడు.సదరు వీఆర్వో గారి ఫిర్యాదు మేరకు 06.12.2022 వ తేదీన పాణ్యం పోలీసు స్టేషన్ లో కేసు నెంబర్ 1186/02/బ120(ః), 466,467, 468, 471, 472 తీ/డబ్ల్యు 34 గా కేసు నమోదుచేయడం జరిగినది. ఈ కేసు విచారణలో భాగంగా, నిన్నటి దినం అనగా 11.12.2022 వ తేదీన ఈ కేసులో పైన కనబరచిన ముద్దాయిలు, లను పాణ్యం ఎస్సై వారి సిబ్బంది కలిసి సాయంత్రం 5.00 గంటలకు పాణ్యం మండలం బలపనూరు మెట్ట వద్ద గల స్కూల్ వద్ద అరెస్టు చేయడమైనది. ట్యాపరింగ్ కు ఉపయోగించిన 19 సీట్లు, 01 ఆర్ యస్ ఆర్ . రికార్డ్ మరియు 01 స్టాంప్ పాడ్ లను వారి వద్ద నుండి స్వాధీనం చేసుకు న్నారు.ఈ కేసులో 2 ముద్దాయి అయిన భూమని నాగేశ్వర రావు, 42 సం, తండ్రి: పెద్ద సుబ్బరాయుడు, ఒండుట్ల గ్రామము, గడివేముల మండలము అనే అతను తన గ్రామముకు దగ్గరలోనే ఉన్న పాణ్యం మండలములోని పిన్నాపురం గ్రామములో ఆ గ్రామస్తులు అయిన కరిమద్దెల చిన్న సుబ్బయ్య రాముడు మరియు అతని అక్క కరిమద్దెల నాగమ్మ అనే వాళ్ళు గ్రామములో నివాసము ఉండడము లేదని, వాల్ల పొలాలు చాలా సంవత్సరముల నుండి సాగు చేయడము లేదని అందుకు సదరు పొలాలను స్వాధీనము చేసుకోవాలని, నకిలీ ఆధార్ కార్డ్ లతో 28.08.2020 వ తేదీన పాణ్యం సబ్ రిజిస్టర్ ఆఫీసులో తన భార్య సరస్వతి పేరున మరియు పిన్నాపురం ఎల్లప్ప ఎల్లయ్య సన్ ఆఫ్. మందయ్య, గోపవరం గ్రామము, మహానంది మండలము పేరున రిజిస్టర్ చేయించినాడు.ఈ విషయములో ఈ కేసులో -2 ముద్దాయి అయిన భూమని నాగేశ్వర రావు, మరియు ఇంకొందరి పైన పాణ్యం పోలీసు స్టేషన్ నందు 94/2021. 419,420,471 తీ/లి 34 ఐపి సి గా కేసు నమోదు చేయడం జరిగింది. ఈ విషయమై భూమన నాగేశ్వరరావు కు మరియు కరిమద్దెల చిన్న సుబ్బయ్య రాముడు వాళ్ళకు మద్యన సివిల్ కోర్ట్ లో కేసు పెండింగ్ లో ఉంది. సదరు పొలము గురించి కేసులు పెండింగ్ లో ఉన్నందున రెవెన్యూ అధికారులు ఆన్ లైన్ ఆడంగల్ లో రెడ్ గుర్తులో పెట్టినారు.అందుకు ఏ2 ముద్దాయి నాగేశ్వర రావు తనకు దూరపు బంధువు మరియు వరుసకు భావమరిది అయిన పాణ్యం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న ఆవుల శేషాద్రి తో సహాయం కోరగా, ఆర్ ఐ ఆవుల శేషాద్రి నాగేశ్వర రావుతో ఆర్ యస్ ఆర్ 1908 రిజిస్టర్ లో వివాదము లో ఉన్న పొలము సర్వే నంబర్ ఎదురుగా మీ పూర్వీకుల పేర్లు ఉంటే ఆ పొలము విషయములో సివిల్ కోర్టు నందు తీర్పు అనుకూలముగా వస్తుందని చెపుతూ, పిన్నాపురం గ్రామ పొలాల్లో ఈ క్రింద తెలిపిన సర్వే నెంబర్లలో ఉన్న సుమారు 161 ఎకరాల పొలాలు గ్రీన్ కో సోలార్ కంపెనీ వాళ్ళు ఎకరాకు 08 నుండి 10 లక్షలు ఇచ్చి కొంటున్నారు. సదరు సర్వే నెంబర్లలో కూడా మీ పూర్వీకుల పేర్లు ఉంటే సోలార్ కంపెనీ నుండి డబ్బులు వస్తాయి, ఆ మొత్తాన్ని మనం పంచుకొందాం అని చెప్పినాడు.అంతట ఏ2 ముద్దాయి నాగేశ్వర రావు తన స్నేహితులైన గువ్వల వెంకట రమణ మరియు కొట్టము వెంకట రమణ ల తో కలసి ఆర్ ఐ శేషాద్రి సలహాలు మరియు సహకారముతో నంద్యాల టౌన్ నందు ఉన్న శ్రీరామ్ కంప్యూటర్ రబ్బర్ స్టాంప్స్ వద్ద నాగేశ్వర రావు మరియు వెంకట రమణ ల పూర్వీకుల పేర్లు మరియు వారికి తెలిసిన ఇంకొంతమంది పూర్వీకుల పేర్లతో నకిలీ స్టాంప్ లు తయారు చేయించి, ఆర్ ఐశేషాద్రి సమక్షములో ఆర్ యస్ ఆర్ - 1908రిజిస్టర్ లో సర్వె నెంబర్ 68, 69, 183, 209, 223, 232, 234, 239, 241, 245, 247, 262/2, 259/1, 259/2 268/1, 269/2, 284/2293/1, 293/2 మరియు 313 లకు ఎదురుగా సీల్లు వేసినారు.సదరు పొలం మొత్తం విస్తీర్ణం సుమారు 161 ఎకరములు ఉంటుంది మరియు దాని విలువ సుమారు 14 కోట్లు. ఈ కేసులో ముద్దాయిగా ఉన్న పాణ్యం తహశీల్దార్ ఆఫీసులో పని చేయుచున్న ఆర్ ఐ శేషాద్రి గారు పరారీలో ఉన్నారు. అతన్ని పట్టుకొనడానికి ప్రత్యేక బృందాలను నియమించడమైనది, త్వరలో అరెస్ట్ చేయడం జరుగుతుంది. ఈ కేసు దరియాప్తు లో ప్రత్యక శ్రద్ధ కనబరచి న పోలీస్ అధికారులు మరియు సిబ్బంది ని జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించడం జరిగినది.

# అన్న దాత గుండెల్లో తుపానుమండల వ్యవసాయ అధికారుల జాడే లేదు





నంద్యాల :-. ఆరుగాలం కష్టపడి పంట చేతికి వచ్చే సమయంలో కురుస్తున్న వర్షాలతో అన్న దాతలు కుదేలు అవుతున్నారు. కోత మిషన్ల తో కోసిన తర్వాత ధాన్యం ఆరబెట్టుకున్న సమయంలో తుపాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు ఇక్కట్లు పడుతున్నారు. అసలే తేమ శాతం ఎక్కువగా ఉందని ధాన్యం కొనుగోలును తిరస్కరిస్తున్న తరుణంలో గత నాలుగు రోజులుగా చిరు జల్లులతో తేమశాతం మరింత పెరిగిందన్నారు . పలు మండలాల్లో ఇంకా నిలువు మీదనే వరిపంట ఉంది. కోతలను వాయిదా వేయాలని అధికారులు తుపాను హెచ్చరికలు తెలియ జేయలేదు. అసలు వ్యవసాయ అధికారులు ఉన్నారో లేదో తెలియని పరిస్థితి . ఈదురుగాలులతో పలు చోట్ల వరి నేల వాలింది. మెట్ట ప్రాంత మండలాల్లోనూ జల్లులు కురిశాయి. తుపాను ప్రభావంతో పలు చోట్ల కుప్పలు చేసి పట్టాలు కప్పారు. కొన్ని చోట్ల ధాన్యం రాసులు తడిసి పోయాయి. నంద్యాల. బండిఆత్మకూరు మండలాల్లో ఎక్కువగా వరి కోత యంత్రాలతో జరిగాయి. భారి వర్షాలు కురిస్తే పంట నష్టం ఎక్కువగా ఉ ండేదని రైతులు తెలిపారు.

# పాన్ ఇండియాని టార్గెట్ చేసిన శాండిల్వుడ్ స్టార్స్!



'కేజీఎఫ్'..'కాంతారా' లాంటి చిత్రాలు కన్నడిగుల ఆలోచనా విధానాన్నే మార్చేసాయి. రెండు చిత్రాలు పాన్ ఇండియాలో భారీ విజయం సాధించడంతో? సొంత భాషలోనే కాదు..పరాయి భాషల్ని టార్గెట్ చేయడం ప్రారంభించారు. యశ్...రిషబ్ శెట్టి ఇకపై ఏ సినిమా చేసినా దాన్ని పాన్ ఇండియాలో రిలీజ్ చేస్తారు. ఆ తరహా కంటెంట్ ఎంపిక చేయడం..సినిమా చేయడమే ఆలస్యం. ఆ హీరోలిద్దర్ని తెరపై చూసేందుకు ప్రేక్షకులు సిద్దంగా ఉన్నారు.అయితే వీళ్లిద్దరి కంటే ముందు కన్నడ నటుడు సుదీప్ సౌత్ లో ఫేమస్ అయ్యే ప్రయత్నాలు చేసారు. తెలుగు..తమిళ భాషల్లో హీరో అనే ట్యాగ్ ని పక్కనబెట్టి వచ్చిన సహాయ పాత్రలన్నింటిలోనూ నటించాడు. 'ఈగ' లాంటి సినిమాలో విలన్ గా నటించి అంతర్జాతీయ స్థాయిలో పాపులర్ అయ్యాడు. అటుపై బాహుబలి....సైరా నరసింహారెడ్డిలాంటి ప్రతిష్టాత్మక చిత్రాల్లోనూ నటించాడు.తమిళ్ లోనూ చాలా సినిమాలు చేసాడు. ఇప్పుడు తెలుగు మార్కెట్ అంతకంతకు విస్తరించడంతో ఎలాంటి ఆఫర్ వచ్చినా వాలిపోవడానికి రెడీగా ఉన్నాడు. ఇదే కోవలో మరింత మంది కన్నడిగులు పాన్ ఇండియాలో ఫేమస్ అవ్వడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఇప్పటికే కన్నడ సూపర్ స్టార్ గా దూసుకుపోతున్న శివరాజ్ కుమార్ జైలర్ చిత్రంలో కీలకపాత్ర పోషిస్తున్నారు.అలాగే ధనుష్ కొత్త సినిమాకి సంతకం చేసారు. ఈ రెండు సినిమాలు పాన్ ఇండియా వైడ్ అన్ని భాషల్లోనూ రిలీజ్ కానున్నాయి. అలాగే బాలకృష్ణ కథానాయకుడిగా నటిస్తోన్న వీరసింహారెడ్డిలో మరో కన్నడ నటుడు దునియా విజయ్ విలన్ గా నటిస్తున్నారు. రక్షిత్ లాంటి హీరో కూడా తెలుగులో అవకాశాలు వస్తే నటించడానికి రెడీగా ఉ న్నాడు.ఇప్పటికే తన కన్నడ చిత్రాల్ని తెలుగులో తప్పక అనువాదమయ్యేలా చూసుకుంటున్నాడు. ఇంకా యంగ్ స్టార్స్ సహా సీనియర్ హీరోలు కూడా తెలుగు..తమిళ్..హిందీలో ఛాన్సులొస్తే నటించడానికి రెడీగా ఉన్నారు. మలయాళం నటులు దుల్కార్ సల్మాన్.. ఫహాద్ ఫాజల్...ఉన్నిముకుందన్ లాంటి వారు తెలుగు సినిమాల్లో నటించడానికి ఆసక్తి చూపిస్తున్న సంగతి తెలిసిందే.

# మా అమ్మాయిల విషయంలో చాలానే టెన్షన్ పడ్డ

డా. రాజశేఖర్ జీవితల ఇద్దరు కూతుళ్లు శివానీ శివాత్మిక వారి వారసులుగా సినిమాల్లోకి ఎంట్రీ ఇవ్వడం తెలిసిందే. ఈ ఇద్దరిలో శివాత్మిక 'దొరసాని' సినిమాతో పరిచయం కాగా శివానీ 'అద్భుతం' సినిమాతో తెరంగేట్రం చేసింది. రీసెంట్ గా రాజ్ తరుణ్ తో కలిసి 'అహనా పెళ్లంట'లోనూ నటించింది. ప్రస్తుతం 'విద్యా వాసుల అహం'లో నటిస్తోంది. ఈ మూవీ సంక్రాంతికి రిలీజ్ కాబోతోంది. ఇదిలా వుంటే శివాత్మిక నటించిన అంథాలజీ 'పంచతంత్రం'. హర్ష పులిపాక దర్శకత్వం వహించిన ఈ మూవీ డిసెంబర్ 9న విడుదలైంది.ఈ మూవీ రిలీజ్ సందర్భంగా జీవితా రాజశేఖర్ తమ ఇద్దరు కూతుళ్ల గురించి పలు ఆసక్తికరమైన విషయాల్ని వెల్లడించింది. చిన్ననాటి నుంచి మా అమ్మాయిలు శివానీ శివాత్మిక సినిమాల్లోనే పెరిగారు.ఆ ప్రభావంతోనే పెద్దయ్యాక వాళ్లు మేం కూడా సినిమాల్లో నటిస్తామని చెప్పగానే నేను రాజశేఖర్ టెన్షన్ పడ్డాం. ఎందుకంటే సినిమాల్లో రాణించడం అంత సులభం కాదు. చిన్నప్పటి నుంచి వాళ్లకు ఏది కావాలన్నా అది ఆస్తులమ్మేసైనా చేశాం. కానీ సినిమాల్లో నటించడం పేరు తెచ్చుకోవడం మంచి క్యారెక్టర్స్ రావడం అనేది విధి.దీన్ని ఎక్కడా కొనలేం. అందువల్ల నేను రాజశేఖర్ మా అమ్మాయిల విషయంలో చాలానే టెన్షన్ పడ్డాం. మీరు నటించడంలో మాకు ఎలాంటి ఇబ్బంది లేదు. అందుకు మా వంతు సపోర్ట్ చేస్తాం. అయితే మీరు సినిమాల్లో రాణించొచ్చు.. రాణించకపోవచ్చు. కాబట్టి మీరు బాధపడకూడదని మాత్రమే వారికి సలహా ఇచ్చాం.'పంచతంత్రం' సినిమాని దర్శకుడు చాలా సహజంగా తెరపై ఆవిష్కరించే ప్రయత్నం చేశాడు. ఇందులో అన్ని కథల్లో మన ప్రతి ఒక్కరి జీవితాల్లో ఫేస్ చేసే సమస్యలు కష్టం వచ్చినప్పుడు మనం ఎలా ముందుకు వెళ్లాలనే విషయాలను చాలా చక్కగా ఆవిష్కరించారు. కష్టాల్లో ముందుకెళ్తే ఏదో ఒకరోజు ఖచ్చితంగా సక్సెస్ సాధిస్తాం.అదే విషయాన్ని ఈ సినిమాలో చూపించారు. సినిమా డైరెక్టర్ హర్ష చిన్న వయసులోనే జీవితాన్ని చాలా స్టడీ చేసి తెరకెక్కించినట్టుగా అనిపించింది. తను ఏం చెప్పాలనుకున్నాడో దాన్ని చక్కగా తెరపై ఆవిష్కరించాడు' అని తెలిపారు. శివానీ తెలుగులో ఐదు.. తమిళంలో రెండు సినిమాల్లో నటించింది. ఇక శివాత్మిక తెలుగులో మూడు తమిళంలో రెండు సినిమాల్లో నటించింది. కృష్ణవంశీ రూపొందిస్తున్న 'రంగమార్తాండ'లో శివాత్మక నటిస్తోంది. ఈ మూవీ త్వరలోనే విడుదల కానుంది.




# రహస్య ప్రియుడితో జాన్వీ?

అనుష్క శర్మ.. దీపిక.. కత్రిన .. ఆలియా.. తమ ప్రియుల విషయంలో ప్రతిదీ రహస్యంగా దాచాలనుకున్నా ఏదీ దాగలేదు. సుదీర్ఘ ప్రేమాయణాలతో బాలీవుడ్ మీడియాలో నిరంతరం హాట్ టాపిక్ గా మారేవారు. చివరికి తమ ప్రేమికులను కొంగున కట్టేసుకుని గడుసరి భామలు అనిపించారు. ప్రస్తుతం పెళ్లిలోని మజాను సంసారబంధనంలో సరాగాల్ని ఆస్వాధిస్తున్నారు.మునుముందు ఈ జాబితాలో కియరా అద్వాణీ కూడా చేరబోతోంది. ప్రియుడు సిద్ధార్థ్ మల్హోత్రాని సాధ్యమైనంత తొందరలోనే పెళ్లాడేందుకు కియరా సిద్ధంగా ఉందని గుసగుసలు వినిపిస్తున్నాయి. అదంతా సరే కానీ ఇప్పటివరకూ డేటింగుల పరంగా ఎలాంటి గాసిప్స్ లో లేని జాన్వీ కపూర్ పేరు కూడా ఇప్పుడు జాబితాలోకి వచ్చేసింది.తన స్నేహితురాళు సారా అలీఖాన్- అనన్య పాండే వరుస ఎఫైర్లు సాగిస్తున్నా జాన్వీ కపూర్ హీరోలతో అంటీముట్టనట్టుగా వ్యవహరించడం తెలిసిందే. అప్పుడప్పుడు దేవరకొండ లాంటి హీరోలపై కవ్వింపుగా మాట్లాడుతూ ఇన్ స్టా ఫాలోవర్స్ ని పెంచుకునే పని తప్ప డేటింగ్ వరకూ వ్యవహారం వెళ్లలేదు. అయితే తన స్కూల్ కాలేజ్ స్నేహితులతో చనువుగా ఉండడం మాత్రం కొన్నిసార్లు బయటపడింది. కానీ పబ్లు క్లబ్బు ల్లో స్నేహాలను ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు.కానీ ఇప్పుడు మాజీ ప్రియుడు శిఖర్ పహారియా అంటూ పాత పేరును కొత్తగా తెరపైకి తెచ్చింది బాలీవుడ్ మీడియా. అతడితో కలిసి జాన్వీ కపూర్ మాల్దీవుల్లో విహారయాత్రను ఆస్వాధిస్తోందని గుసగుస వినిపిస్తోంది. అంతేకాదు దీనికి అభిమానులు తాజా ఫోటో ప్రూఫ్ ని కూడా చూపెడుతున్నారు. శిఖర్ పహారియా జాన్వీకి చాలా క్లోజ్ ఫ్రెండ్. స్కూల్ డేస్ నుంచి స్నేహితులు. కానీ ఆ ఇద్దరి బంధంపైనా పుకార్లు ఉన్నాయి. ఇప్పుడు ఇన్ స్టాగ్రామ్ స్టోరీస్ లో శిఖర్ పహారియా మూన్ లైట్ చిత్రాన్ని అనేక మంది నెటిజనులు అర్థం చేసుకున్నారు. జాన్వీ కపూర్ శిఖర్ పహారియాతో కలిసి మాల్దీవుల్లో తన వెకేషన్ ను ఎంజాయ్ చేస్తోందని అభిమానులు గ్రహించారు.జాన్వీ తన ఇన్ స్టాగ్రామ్ హ్యాండిల్ లో మూన్ లైట్ కింద అద్భుతమైన ఫోటోలను షేర్ చేయగా.. ఈ ఫోటోలలో వైట్ అండ్ వైట్ కటౌట్ లుక్ లో కనిపించింది. ఇంతలోనే ఒక నెటిజన్ తన ఇన్ స్టాలో ఆమె మాజీ శిఖర్ పహారియా పోస్ట్ చేసిన చంద్రకాంతి ఫోటోని షేర్ చేసాడు. "కాబట్టి జాన్వీ ఢ వీర్ పహారియా మాల్దీవులలో కలిసి గడుపుతున్నారు" అని సదరు అభిమాని దీనికి క్యాప్షన్ ఇచ్చాడు. జాన్వీ కూచుని ఉన్న చోట బ్యాక్ డ్రాప్ లో సముద్రం కనిపిస్తోంది. అలాగే బ్యాక్ లెస్ లుక్ ని ఆవిష్కరించే ఫోటో ఇది. ఇన్ స్టాలో ఈ ఫోటోలను షేర్ చేస్తూ.. హాఫ్ మూన్ ఎమోజీని షేర్ చేసింది. "లేలేత చంద్రకాంతిలో నన్ను కలవండి" అంటూ సగం పసుపు చంద్రుని ఎమోజీని షేర్ చేసింది. ఈ ఫోటోలపై స్పందిస్తూ జాన్వీ మాజీ ప్రియుడు శిఖర్ పహారియా "మూన్ స్పిరిట్ (రెడ్ హార్ట్ ఎమోజి)" అని రాశారు. కొంతకాలంగా జాన్వీ మాల్దీవుల విహారం నుంచి వరుసగా కొన్ని లీకులు అందిస్తోంది. గజిబిజి జుట్టు.. ఇరిడెసెంట్ స్కైస్... లవణం గాలులు అంతులేని సముద్రం.. అంటూ కవిత్వం చెబుతూ కొన్ని ఫోటోలను షేర్ చేయగా అవి వైరల్ అయ్యాయి.శిఖర్ పహారియా మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి సుశీల్ కుమార్ షిండే మనవడు. అతను గతంలో జాన్వీ కపూర్ తో డేటింగ్ చేసాడని కథనాలొచ్చాయి. అయితే అతడు ఆ తరువాత జాన్వీ నుంచి విడిపోయాడు. కరణ్ జోహార్ తన చాట్ షో.. కాఫీ విత్ కరణ్ 7 లో వారి డేటింగ్ పుకార్లను దాదాపుగా ధృవీకరించారు. జాన్వీ ఇటీవల ముంబైలో శిఖర్ తో షికార్లు చేస్తూ కెమెరా కంటికి చిక్కిన ఫోటోలు వైరల్ అయ్యాయి.



# పాకిస్తాన్ గడ్డపై ఇంగ్లండ్ సరికొత్త చరిత్ర.. 22 ఏళ్ల తర్వాత తొలి సారిగా



పాకిస్తాన్ గడ్డపై ఇంగ్లండ్ జట్టు చరిత్ర సృష్టించింది. 22 ఏళ్ల తర్వాత తొలి సారి టెస్టు సిరీస్‌ను ఇంగ్లీష్ జట్టు కైవసం చేసుకుంది. ముల్తాన్ వేదికగా పాకిస్తాన్‌తో జరిగిన రెండో టెస్టులో 28 పరుగుల తేడాతో ఇంగ్లండ్ విజయం సాధించింది.తద్వారా మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలూండగానే 2-0 తేడాతో సిరీస్‌ను స్టోక్స్ సేన సొంతం చేసుకుంది. కాగా ఇంగ్లండ్ జట్టు చివరసారిగా పాక్ గడ్డపై 2000లో టెస్టు సిరీస్‌ను కైవసం చేసుకుంది.355 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్తాన్ ఆఖరి వరకు పోరాడింది. అయితే లంచ్ విరామం తర్వాత వరసక్రమంలో వికెట్లు కోల్పోవడంతో పాక్ 328 పరుగులకు ఆలౌటైంది. దీంతో నాలుగు రోజుల్లోనే ఇంగ్లండ్ మ్యాచ్‌ను ముగించింది. పాక్ బ్యాటర్లలో షకీల్(94) టాప్ స్కోరర్‌గా నిలవగా.. ఇమామ్-ఉల్-హాక్(60), నవాజ్(45) పరుగులతో పర్వాలేదనపించారు. ఇంగ్లండ్ బౌలర్లలో మార్క్ వుడ్ 4 వికెట్లతో అదరగొట్టాడు.అతడితో పాటు రాబిన్సన్, జేమ్స్ అండర్సన్ తలా రెండు వికెట్లు, లీచ్, రూట్ ఒక్కో వికెట్ పడగొట్టారు. ఇక అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 281 పరుగులు చేయగా.. పాకిస్తాన్ తమ మొదటి ఇన్నింగ్స్‌లో 202 రన్స్‌కే ఆలౌటైంది. దీంతో 79 రన్స్ ఆధిక్యం ఇంగ్లండ్‌కు లభించింది.ఇక రెండో ఇన్నింగ్స్‌లో 275 రన్స్‌కు ఆలౌటైంది. ఈ క్రమంలో పాకిస్తాన్ ముందు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో కలిసి 355 పరుగుల లక్ష్యాన్ని ఇంగ్లండ్ ఉంచింది. ఇక ఈ మ్యాచ్ సెకెండ్ ఇన్నింగ్స్‌లో 108 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడిన ఇంగ్లండ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.

## కోచ్ కాదు.. నోటి మాటలే శాపంగా మారాయా?

క్రిస్టియానో రొనాల్డో.. ఫుట్‌బాల్‌లో పరిచయం అక్కర్లేని పేరు. ఈ దశాబ్దంలో అత్యున్నత ఆటగాళ్లలో రొనాల్డో ఒకడిగా ఉన్నాడు. మైదానంలో పాదరసంలా కదులుతూ రొనాల్డో చేసే విన్యాసాలు అభిమానులను అలరిస్తుంటాయి.పోర్చుగల్ తరపున 195 మ్యాచ్‌ల్లో 118 గోల్స్ కొట్టిన రొనాల్డోకు ఫిఫా వరల్డ్‌కప్ తీరని కలగా మిగిలిపోయింది.ఈసారి ఎలాగైనా కప్పు కొట్టి ఆ కోరికను నెరవేర్చుకోవాలనుకున్నాడు. కానీ అది సాధ్యపడలేదు. మొరాకో చేతిలో 2-1 తేడాతో ఓడి క్వార్టర్‌లోనే వెనుదిరిగింది. అంతే చిన్న పిల్లాడిలా మారిపోయిన రొనాల్డో వెక్కివెక్కి ఏడ్చాడు. ప్రస్తుతం రొనాల్డో వయస్సు 37 ఏళ్లు. అంటే ఫిట్‌నెస్ కాపాడుకుంటే తప్ప వచ్చే ఫిఫా వరల్డ్‌కప్ అతను ఆడడం కష్టమే.అయితే కీలకమైన క్వార్టర్ ఫైనల్లో రొనాల్డోను బెంచ్‌కే పరిమితం చేయడంపై పోర్చుగల్ కోచ్ ఫెర్నాండో శాంటోజ్‌ను అందరూ తప్పుబడుతున్నారు. ఫెర్నాండో చేసింది తప్పే కావొచ్చు.. ఎందుకంటే రొనాల్డో ఒక సూపర్‌స్టార్.ే ఆ ప్రభావం జట్టుపై బలంగా ఉంటుంది. ఈ విషయంలో శాంటోజ్‌ను తప్పుబట్టడం కరెక్టే. నిజానికి రొనాల్డో ఈ ఫిఫా వరల్డ్‌కప్‌లో పెద్దగా ప్రభావం చూపించింది లేదు. మెగాటోర్నీలో నాలుగు మ్యాచ్‌లాడిన రొనాల్డో కేవలం ఒక్క గోల్‌కే పరిమితమయ్యాడు.రొనాల్డో కొంతమంది అభిమానులు మాత్రం అతని నోటి మాటలే జట్టుకు దూరం చేశాయని.. అదే అతనికి శాపంగా మారిందని పేర్కొనడం ఆసక్తి రేపింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**